# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





ఘనంగా కుక్కుటేశ్వరుడి శ్రీ పుష్ప యాగం


విజయవాడ | సంపుటి:13 | సంచిక:264 | శనివారం | మార్చి 01, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana








## రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునాదిలా బడ్జెట్

- బీసీ వర్గాల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- మే నుంచి మొదలయ్యే సూపర్ సిక్స్ పథకాలకు భారీ కేటాయింపులు
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనకు రోడ్‌మ్యాప్‌గా నేటి బడ్జెట్
- 2025-26 రాష్ట్ర బడ్జెట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా తమ ప్రభుత్వం నిత్యం పనిచేస్తోందని... దానిలో భాగంగా 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి పునాదిలా నిలుస్తుందని దృఢంగా నమ్ముతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు అన్నారు. గత పాలకుల విధ్వంస పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను నిలబెట్టేందుకు ప్రతి క్షణం పనిచేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి ఆర్థిక సవాళ్లు ఉన్నా... 8 నెలల కాలంలోనే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, దీపం వంటి పథకాలతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిక పథకాల్లో 74 పథకాలను ఇప్పటికే ప్రారంభించాం అన్నారు. రాష్ట్ర గతిని మార్చే బడ్జెట్ : బడ్జెట్ అంటే కేవలం ఆయా శాఖలకు చేసే కేటాయింపులుగానే చూడకుండా, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అవసరమయ్యే విధంగా కేటాయింపులు జరిపాం. రాష్ట్ర గతిని, స్థితిని మార్చే సానుకూల, ప్రగతిశీల బడ్జెట్‌ను ప్రజల ముందు ఉంచాం.

మిగతా 2లో

## రూ. 3.22 లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల...

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. రూ. 3.22 లక్షల కోట్లతో ఏపీ వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. 2025-26 వార్షిక బడ్జెట్‌కు ఏపీ క్యాబినెట్ ఆమోదం అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారుపాఠశాల విద్యకు రూ.31,806 కోట్లు కేటాయించారు.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ 2025 ద్వారా రాష్ట్ర ప్రజలపై వరాలు కురిపించింది. కూటమి ప్రభుత్వ ఏర్పాటుతర్వాత మొదటి సారిగా పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెడుతుండటంతో ప్రజలు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. వారు ఆశించినట్లే సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీల అమలుకు ఈ బడ్జెట్ పెద్దపీట వేసారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు కావాల్సిన నిధులను ఈ బడ్జెట్ లో కేటాయించారు. ఇలా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే ఎన్టీఆర్ వైద్య సేవ పథకం అమలుచేస్తోంది చంద్రబాబు సర్కార్. అదనంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యసేవలు అందించాలని... అదికూడా ప్రజలపై ఎలాంటి భారం పడకుండా ఉండాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఇందుకు తగినట్లుగా ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా పథకాన్ని ప్రకటించారు.

మిగతా 2లో

## వ్యవసాయ బడ్జెట్ రూ.48,340 కోట్లు

-అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ.9,400 కోట్లు..

-వ్యవసాయ శాఖకు రూ.12,401 కోట్లు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అగ్రికల్చర్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రైతులకు బడ్జెట్‌లో తీపికబురు చెప్పారు. మొత్తం రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రభుత్వ ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో ఆయా రంగాలకు భారీగా కేటాయింపులు చేసింది. ఈ బడ్జెట్‌లో ఎరువులు, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ యంత్రాల రాయితీ, డ్రోన్ల రాయితీకి సంబంధించి భారీగా కేటాయింపులు చేశారు. ఈ కేటాయింపుల వల్ల రైతులకు భారీగా మేలు జరగనుంది అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

**వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు**

అసెంబ్లీలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రవేశపెడుతూ కీలక ప్రసంగం చేశారు. మొత్తం రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

మిగతా 2లో



## తమ్ముడి ఆస్తి అన్నకు వస్తుందా...?

-తమ్ముడి సెల్ ఫోన్ అన్న వాడుకోవచ్చు...
-తమ్ముడి అకౌంట్ అన్న సంతకాలు చెల్లుబాటు అవుతాయా ..
-ఈ అన్న దమ్ముల కోసం ఆర్బీఐ నిబంధనలు మార్చారా..
-తమ్ముడికే తిఖానా లేదు...అన్న పరమాన్నం పెడతాడట..
-అక్క చెల్లి అంటూ ఆపదల్లోకి నెట్టేస్తే..
-నేనున్నానంటూ అనడం...అడ్రెస్ లేకుండా పోవడం..
-ఇరికించి ఇబ్బందులు పాలు చేసి ఇల్లు వదిలి రాకపోవడం..
-ప్రపంచంలో ఏడు వింతలు ఉంటే ఇదొక వింత..
-మాటలే కోటలు దాటాతాయి..చేతలు మాత్రం వరండా దాటవ్..
-తమ్ముడొక మహనీయుడు.. అన్నొక అపరదాన కర్ణుడు..
-తమ్ముడు లీలలకు అన్న బాధ్యత వహిస్తాడా..
-తమ్ముడి పాపాలు మాత్రం అన్నకు పట్టవంటా...
-ఎందరి పరువు తీసి వీడి పరువు పోయిందని పుకార్లు..
-పరువుకే పరువు పోతుంది ఆ చరిత్ర తెలిస్తే..
-చైతన్య ను అడిగితే తెలుస్తుంది ఆ చరిత్ర..
-అప్సర థియేటర్ దగ్గరి అంగడి లో ఉంది అసలు చరిత్ర..
-ఎందుకో మరి ఈ పిచ్చి కూతలు..
-ఆయన ఐదు వేలు ఇవ్వలేదని ఆర్తనాదాలు పెడితే..
-శివపూజ పేరుతో బాబాయి అబ్బాయి కి హ్యాండ్ ఇస్తే..
-ఈ చిత్త శుద్ధి చూసి సిగ్గు పడలా..
-ఏమిటో ఆ పీకుడు...ఈ పీకుడు..
-నిలువ నీడలేక ...మ్యాంగో చెట్టు గతి అయితే..
-ఈ గఫ్ఫాలు ఎందుకురా బేబీ..
-ఏమిటా గబ్బు కూతలు ...గలీజు పనులు...

(జాస్తి కృష్ణసింధు, ప్రజాభూమి ప్రతినిధి,క్రైం)




## అంకెల గారడీలా రాష్ట్ర బడ్జెట్

- ఆత్మస్తుతి-పరనిందకే పరిమితమైన బడ్జెట్
- చంద్రబాబు, లోకేష్ ల పొగడ్తలతో ముంచెత్తారు
- గత ప్రభుత్వాన్ని దూషించడానికే ప్రాధాన్యత
- ఏ ఒక్క వర్గానికి మేలు చేయని బడ్జెట్ ఇది
- ఎన్నికల హామీల అమలుకు కేటాయింపులు ఏవీ?
- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవకు అరకొర కేటాయింపులు
- నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదు
- మహిళలకు ఉచిత బస్సు ఊసే కనిపించలేదు

-వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్సీల ధ్వజం

## రాహుల్ గాంధీని ప్రధాన మంత్రినిచేసే వరకు విశ్రమించవద్దు: రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి, హైదరాబాద్:-



రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు విశ్రమించవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పదవులు రాని వారు నిరుత్సాహపడవద్దని, కష్టపడిన వారికి తప్పకుండా పదవులు వస్తాయని హామీ ఇచ్చారు.

మిగతా 2లో




లోపలి పేజీలో

## రాష్ట్ర ప్రజలకు అండగా ఉండేది కూటమి ప్రభుత్వమే

రాష్ట్ర బడ్జెట్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## పాపారావు గారు ఈ పాపాలపై మీ మాటేమిటి...?

-మూడు సర్కిల్ లలో మూటలు మాయం అవుతుంటే...!!!
-కోటా బియ్యం కొల్లగొడుతుంటే కనిపించలేదా
-లేక కాసులేమైనా అప్ప జెప్పుతున్నారా..



-కానూరు లో కొట్టుకు చచ్చిన దిక్కులేక పోయే..
-తాడి గడపలో తన్నుకు చచ్చిన చలించక పోయే..
-ఎండియూ వాహనాలే యథేచ్ఛగా తరలిస్తుంటే..
-వేల తన్నులు తన్నుకు పోతుంటే...
-అడ్డరోడ్డు నుండి అడ్డ దారిలో తరలివెల్తుంటే..
-వడ్లమూడి నుండి వాటంగా వేరే రాష్ట్రాలకు పంపిస్తుంటే..
-విజిలెన్స్ వేరే ధ్యాసలో ఉందా..
-ఏఎస్ఓ లు ఏ లెక్కలు సరిచూస్తున్నారో మరి...
-అక్రమ వ్యాపారం కోసం నువ్వా నేనా అంటుంటే..
-మంత్రి గారి ముమ్మర తనిఖీలు ముగిసినట్లేనా..
-ఈ మాయదారి గాళ్ల మాయలు మితి మీరి పోతుంటే ..
-ఈ అక్రమ దందాను ఆపే వారెవరు...?

(రామ మోహన్ రెడ్డి, సంపాదకులు)

## రాహుల్ గాంధీని ప్రధాన మంత్రినిచేసే వరకు విశ్రమించవద్దు

మొదటిపేజీ తరువాయి

నాలుగైదేళ్ల జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చినట్లు చెప్పారు.పార్టీ కోసం నమ్మకంగా పనిచేసిన వారికి కూడా ఉన్నత పదవులు ఇచ్చినట్లు చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చామని, మార్చి 10వ తేదీ లోపు జిల్లాల వారీగా ఇంఛార్జ్ మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దని ముఖ్యమంత్రి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌కు ఎక్కువ, తక్కువ అనే తారతమ్యాలు లేవని ఆయన వెల్లడించారు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు.

# రూ. 3.22 లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల...

మొదటిపేజీ తరువాయి

అనారోగ్యంతో బాధపడే పేద, మధ్యతరగతి ప్రజలు కార్పోరేట్ స్థాయి వైద్యం పొందలేకపోతున్నారు. ఇకపై అలా జరక్కుండా ఏపీలోని ప్రతిఒక్కరు మెరుగైన వైద్యం పొందేందుకే ఈ భీమా పథకాన్ని రూపొందించారు. ఇప్పటికే ఈ పథకం అమలుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సంవత్సరం నుండే ఈ భీమా పథకాన్ని అమలు చేస్తామని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు.గత వైసిపి హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురయిన వైద్యారోగ్య రంగాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. అందుకోసమే ఈ బడ్జెట్ లో భారీగా నిధులు కేటాయించామని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖకు ఏకంగా రూ.19,264 కోట్లు కేటాయించారు. ఇక గత ప్రభుత్వం ఈ వైద్యారోగ్య శాఖలో భారీగా బకాయిలు పెట్టారని... వాటిని కూడా చెల్లిస్తూ వస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వం కేవలం ఈ వైద్యారోగ్య శాఖలో రూ.6,400 కోట్లు బకాయి పెట్టిందని... దీంతో ఈ శాఖకు ఎన్ని నిధులు కేటాయించినా వీటి చెల్లింపుకే సరిపోతోందని ఆర్థిక మంత్రి ఆందోళన వ్యక్తం చేసారు. అందువల్లే దశలవారిగా ఈ బకాయిలు చెల్లించాలని నిర్ణయించామని... ఇప్పటికే రూ.1,645 కోట్లు చెల్లించామని పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

మొత్తంగా ఓవైపు భారీగా నిధులు కేటాయించి... మరోవైపు దశలవారిగా పాత బకాయిలు చెల్లిస్తూ వైద్యారోగ్య రంగాన్ని తిరిగా గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా అనారోగ్యంతో వైద్యం కోసం వచ్చేవారిని డాక్టర్లు, సిబ్బంది, మందులు,సౌకర్యాలు, ఇతర సేవల కొరత లేకుండా మెరుగైన వైద్యం అందేలా చూస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి కార్పోరేట్ వైద్యం అందాలన్నదే తమ లక్ష్యమని పయ్యావుల కేశవ్ తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇవాళ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025 లో సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది. ముఖ్యంగా ప్రజలపై ఆర్థికభారాన్ని తగ్గించే పథకాలు, హామీల అమలుకు సిద్దమైంది. అందులో భాగంగానే ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య భీమా పథకంతో పాటు చిన్నారుల విద్యాభ్యాసం కోసం తల్లికి వందనం, రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాల అమలుకు సిద్దమయ్యారు. ఇక ఎస్సి, ఎస్టి కుటుంబాలకు విద్యుత్ భారం నుండి ఉపశమనం కల్గించేందుకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలుచేస్తామని ప్రకటించారు. చేనేత,నాయి బ్రాహ్మణులకు కూడా ఉచిత విద్యుత్ అందించనున్నట్లు తెలిపారు. ఎన్టిఆర్ ఫించన్ల నుండి ఇళ్ల నిర్మాణం వరు అనేక ప్రజాసంక్షేమ పథకాల అమలుకి చంద్రబాబు సర్కార్ సిద్దమయ్యింది.

**బడ్జెట్ కేటాయింపుల వివరాలు ఇవే**

వ్యవసాయ బడ్జెట్ రూ.48 వేల కోట్లు, పాఠశాల విద్యాశాఖ-రూ.31,806 కోట్లు, బీసీ సంక్షేమం-రూ.23,260 కోట్లు, వైద్యారోగ్య శాఖ-రూ.19,265 కోట్లు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ-రూ.18,848 కోట్లు, జలవనరుల శాఖ-రూ.18,020 కోట్లు, పురపాలక శాఖ-రూ.13,862 కోట్లు, ఇంధన శాఖ-13,600 కోట్లు రవాణాశాఖ-రూ.8,785 కోట్లు, వ్యవసాయశాఖ-రూ.11,632 కోట్లు, సాంఘిక సంక్షేమం కోసం రూ.10,909 కోట్లు కేటాయింపు, ఆర్థికంగా వెనుకబడినవారి సంక్షేమంకోసం 10,619 కోట్లు, అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు, రోడ్ల నిర్మాణం, మరమ్మతులు రూ.4,220 కోట్లు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు రూ.605 కోట్లు, ఆర్టీజీఎస్‌కు రూ.101 కోట్లు, ఐటీ, ఎలక్ట్రానిక్స్‌కు రాయితీలు రూ.300 కోట్లు, NTR భరోసా పెన్షన్ రూ.27,518 కోట్లు, ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు, మనబడి పథకానికి రూ.3,486 కోట్లు, తల్లికి వందనం పథకానికి రూ.9,407 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు, బాల సంజీవని పథకానికి రూ.1,163 కోట్లు, చేనేత, నాయీబ్రాహ్మణుల ఉచితవిద్యుత్‌కు రూ.450కోట్లు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ స్కాలర్‌షిప్‌లకు రూ.3,377కోట్లు, స్వచ్ఛ ఆంధ్రకు రూ.820 కోట్లు, ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్‌కు రూ.400 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6,300 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.300 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు రూ.11,314 కోట్లు, పోలవరం నిర్మాణానికి రూ.6,705 కోట్లు, జల్‌జీవన్ మిషన్‌కు రూ.2,800 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.500 కోట్లు

# వ్యవసాయ బడ్జెట్ రూ.48,340 కోట్లు

మొదటిపేజీ తరువాయి

వీటిలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించినట్లు చెప్పుకొచ్చారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి వ్యవసాయమే ఆధారమని... వికసిత్ భారత్‌కు అనుసంధానంగా ఏపీ పురోభివృద్ధి ఉంటుందని రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి అచ్చెనాయుడు వెల్లడించారు. సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యంగా సభలో ప్రస్తావించారు.

గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.120 కోట్ల విత్తన రాయితీ చెల్లించినట్లు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామని... వ్యవసాయ రంగంలో తొలిసారి డ్రోన్‌ల వినియోగం చేపట్టామని రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. భూమి ఉన్న రైతుకు గుర్తింపు సంఖ్య ఇస్తున్నామని.. అర్హులైన కౌలు రైతులకు హక్కు కార్డులు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**వ్యవసాయ బడ్జెట్ కేటాయింపులు**

గ్రోత్ ఇంజిన్లుగా 11 పంటలను ప్రభుత్వం పేర్కొంది. రైతులకు వడ్డీలేని రుణాల కింద రూ.250 కోట్లు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ.9,400 కోట్లు. ఉచిత పంటల బీమా కోసం రూ.1,023 కోట్లు. వ్యవసాయ శాఖకు రూ.12,401 కోట్లు. ఎరువుల స్టాక్ నిర్వహణకు రూ.40 కోట్లు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి రూ.61 కోట్లు. వ్యవసాయ యంత్రాల రాయితీకి రూ.139 కోట్లు. సహకారశాఖకు రూ.239.85 కోట్లు. పశుసంవర్థక శాఖకు రూ.1,112.07 కోట్లు. మత్స్య రంగానికి రూ. 540.9 కోట్లు. 7.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశాం. డ్రోన్ల రాయితీ కోసం రూ.80 కోట్లు. 875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.219 కోట్లు. విత్తన రాయితీ పంపిణీకి రూ.240 కోట్లు. ఉద్యాన శాఖకు రూ.930.88 కోట్లు. పట్టుపరిశ్రమకు రూ.96.22 కోట్లు

# రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునాదిలా బడ్జెట్

మొదటిపేజీ తరువాయి

కీలక రంగాలకు, సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించాం. రూ.3,22,359 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్... స్వర్ణాంధ్ర - 2047 విజన్‌లోని 10 సూత్రాల లక్ష్య సాధనకు వారధిగా నిలుస్తుంది. పేదరిక నిర్మూలనలో భాగంగా పెద్ద ప్రాజెక్టుల మూలధన వ్యయం కోసం వయబులిటీ గ్యాప్ ఫండ్ కింద రూ.2,000 కోట్లు కేటాయించాం. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో కొత్తగా అభివృద్ధి పనులు చేపడతాం. సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యత : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేలా సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో సహేతుక కేటాయింపులు జరిపాం. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, తల్లికి వందనం పథకం కోసం రూ.9,407 కోట్లు కేటాయించాం.బీసీలకు బాసటగా బడ్జెట్ కేటాయింపులు : బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడంలో మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న వెనుకబడిన తరగతులైన బీసీ సోదరుల సంక్షేమానికి రూ. 47,456 కోట్లు ఈసారి బడ్జెట్‌లో కేటాయించాం. ఆదరణ-3 పథకం అమలుకు రూ. 1,000 కోట్లు ఇవ్వడం ద్వారా మళ్లీ బీసీలకు అండగా నిలిచాం. ఎవరూ ఎప్పుడూ ఇవ్వని విధంగా బీసీ వర్గాల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు అందించి తోడుగా నిలిచేందుకు కూడా నిర్ణయం తీసుకున్నాం. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు రూ.20 వేలు ఈ ఏడాది నుంచి ఇవ్వబోతున్నాం. మత్స్యకారులకు ఆర్థిక సాయం కింద రూ. 230 కోట్లు కేటాయించాం. రైతన్నకు అండగా నిలిచేలా బడ్జెట్ : దేశానికి అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని నిలబెట్టేందుకు రూ. 48,341 కోట్లు కేటాయించాం. అత్యంత కీలకమైన జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు కేటాయించాం. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కీలకమైన విద్యాశాఖకు రూ. 34,311 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ. 20,218 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి 8,159 కోట్లు, మైనారిటీ సోదరుల కోసం రూ. 5,434 కోట్లు కేటాయించాం.అభివృద్ధి ఆగదు : అభివృద్ధి ఉంటేనే ఆదాయం వస్తుంది... ఆదాయం ఉంటేనే సంపూర్ణ సంక్షేమం అందించగలుగుతాం. అందుకే అభివృద్ధి పనులకు కూడా ఎక్కడా తగ్గకుండా కేటాయింపులు జరిపాం. రహదారులకు రూ.8,785 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ. 3156 కోట్లు కేటాయించాం. పోలవరం, జల్ జీవన్ మిషన్, స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాలకు సమృద్ధిగా నిధులు కేటాయించాం.ప్రతి క్షణం, ప్రతిగంటా ప్రజల కోసం :ప్రతిక్షణం, ప్రతిగంటా, ప్రతిరోజూ ప్రజల కోసం ఆలోచించే మీ ప్రభుత్వం మీ అవసరాలు, ఆకాంక్షలు తీర్చేందుకు ఈ బడ్జెట్‌ను తీసుకువచ్చింది. మీ అందరి సహకారంతో స్వర్ణాంధ్ర - 2047 విజన్ కలను నిజం చేసుకునే క్రమంలో 2025-2026 బడ్జెట్... ఆ లక్ష్యాల దిశగా మార్గాన్ని చూపిస్తుందని నమ్ముతున్నాను. మొత్తంగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ సంతృప్తిని ఇచ్చింది.



# అంకెల గారడీలా రాష్ట్ర బడ్జెట్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అమరావతి: కూటమి ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడీలా ఉందని వైయస్ఆర్సీపీకి చెందిన శాసనమండలి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం సభ వాయిదా తరువాత అసెంబ్లీ బయట వైయస్ఆర్ సీపీకి చెందిన ఎమ్మెల్సీలు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వాన్ని దూషించడం, సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ లను పొగడ్తలతో ముంచేత్తడానికే బడ్జెట్ ప్రసంగంలో ప్రాధాన్యత ఇచ్చారని వారు మండిపడ్డారు. ఎన్నికల హామీల అమలుకు సంబంధించిన అంశాలు లేకుండా, అరకొర కేటాయింపులతోనే బడ్జెట్ ను ఆత్మస్తుతి-పరనిందతో ముగించారని అన్నారు. ఎవరెవరు ఏమన్నారంటే..- బడ్జెట్ పేరుతో మరోసారి వంచన: బొత్స సత్యనారాయణ, శాసనమండలి ప్రతిపక్షనేత గత ప్రభుత్వాన్ని దూషిస్తూ... సీఎం, ఆయన తనయుడిని ప్రశంసలతో ముంచెత్తుతూ... కూటమి ప్రభుత్వం తాజా బడ్జెట్ ను ప్రవేశపెట్టడం చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. చట్టసభల్లో సభ్యుడుగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఎప్పుడూ ఇలా పొగడ్తలతో బడ్జెట్ ను ముంచేయడం చూడలేదు. ఇటువంటి సంప్రదాయం కొత్తగా ఉంది. బడ్జెట్ ప్రసంగంలో ఎందుకు ఇన్నిసార్లు చంద్రబాబు, లోకేష్ లను పొగడటం చేశారో అర్థం కాలేదు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలపై కేటాయింపులు ఎక్కడా లేవు. ప్రభుత్వం ప్రజలను మళ్ళీ మోసం చేసింది. సూపర్ సిక్స్ అంటూ గొప్పగా ప్రజలను నమ్మించారు. మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15వేలు, నిరుద్యోగులకు రూ.3000 భృతి, రైతులకు రూ.20వేల భరోసా అన్నారు. కానీ వాటికి చేసిన కేటాయింపులు అరకొరగానే ఉన్నాయి. రాష్ట్రంలో 81 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. వారికి తల్లికి వందనం ఇవ్వ లంటే దాదాపు రూ.12వేల కోట్లు అవసరం. కానీ కేటాయింపులు చూస్తే కేవలం రూ. 9,400 కోట్లు మాత్రమే. రాష్ట్రంలో కింద 52 లక్షల మందికి మా ప్రభుత్వంలో రైతుభరోసా ఇచ్చాం. ఈ రోజు అంతమందికి ఇరవై వేల చొప్పున సుమారు రూ.12వేల కోట్లు అవసరం. కానీ బడ్జెట్ లో కేటాయించింది నామమాత్రమే. మహిళలకు అట్టహాసంగా ఉగాది నుంచి ఉచిత బస్సు అన్నారు. దీనిపై ఎక్కడా ప్రస్తావనే లేదు. ఇక మూలధన వ్యయంపై పొంతన లేకుండా చూపించారు. గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో గత ప్రభుత్వంలో రూ.3000 కోట్లు మార్కెట్ ఇంట్రవెన్షన్ కింద నిధిని ఏర్పాటు చేసి, రైతులను ఆదుకున్నాం. ఈ కూటమి ప్రభుత్వంలో కేవలం రూ.300 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇదేనా రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి ప్రేమ? మిర్చియార్డ్ లో రైతుల కష్టాలను తెలుసుకునేందుకు వెళ్ళిన వైయస్ జగన్ గారిపైన కేసులు పెట్టారు. ఇప్పుడు బడ్జెట్ లో మిర్చి రైతులకు ధర లభించడం లేదు, కేంద్రం ఆదుకోవాలని ప్రస్తావించారు. ఈ రోజు వరకు ఒక్క బస్తా మిర్చి అయినా ప్రభుత్వం కొనుగోలు చేయించిందా? బడ్జెట్ సమావేశల్లో వైయస్ఆర్సీపీ నిర్మాణా త్మకంగా ప్రభుత్వ మోసాలు, వైఫల్యాలను ఎండగడుతుంది. - ఉత్పాదక రంగానికి కేటాయింపులు లేవు : కుంభా రవిబాబు, ఎమ్మెల్సీఅంకెలే తప్ప అభివృద్ధి కనిపించని బడ్జెట్ ఇది. బడ్జెట్ అనేది భవిష్యత్ తరానికి సంబంధించి ఆలోచనలతో కూడుకున్నదై ఉండాలి. ఏ రంగంలోనూ స్పష్టత లేకుండా కేవలం రూ.3.26 లక్షల కోట్లు అంటూ అంకెలను ప్రకటించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వెనుకబడిన వర్గాలకు ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా లేవు. మూలధన వ్యయం గురించి చాలా అస్పష్టంగా పొందుపరిచారు. ఉత్పాదక రంగంపై కేటాయింపులు జరిగితే దానివల్ల అభివృద్ధి సాధ్యమవుతుంది.


ఈ బడ్జెట్ లో ఉత్పాదకరంగాన్ని పూర్తిగా విస్మరించారు. ఉత్పాదకరంగంపై బడ్జెట్ కేటాయిం పులు లేకుండా సంపద ఎలా సృష్టిస్తారు? ప్రజలను మోసం చేసే బడ్జెట్ ఇది. రైతాంగాన్ని, నిరుద్యోగులను విస్మరించారు. సూపర్ సిక్స్ కు సంబంధించి ఏ విషయం మీదా క్లారిటీ లేదు. మహిళలకు ఉచిత బస్సుకు కేటాయింపులు లేవు. నిరుద్యోగులకు మూడు వేల హామీ పై ప్రస్తావనే లేదు. రైతాంగాన్ని ఆదుకునేందుకు చేసిన కేటాయింపులు లేవు. బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ లోని డొల్లతనంపై ఖచ్చితంగా ప్రభుత్వంను నిలదీస్తాం. సామాన్య ప్రజానీకానికి ఈ బడ్జెట్ వల్ల ఒరిగేది లేదు. మాటలతో గారడీ చేసిన బడ్జెట్ ఇది. ఏ వర్గానికి ఎటువంటి ప్రయోజనం లేదు. - మహిళలను వంచించిన కూటమి ప్రభుత్వం: వరుదు కళ్యాణి, ఎమ్మెల్సీ:రాష్ట్ర బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసింది. ప్రజలను నిట్టనిలువునా మోసం చేశారు. గత బడ్జెట్ లోనూ దారుణంగా ప్రజలను మోసం చేశారు. పూర్తి స్థాయిలో ఈ బడ్జెట్ లో అయినా హామీల అమలుకు కేటాయింపులు చేస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూశారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులను మోసం చేశారు. ఇది పేదల వ్యతిరేక బడ్జెట్. మహి ళల కు సూపర్ సిక్స్ లో పెద్దపీట వేస్తున్నామని హామీలు ఇచ్చారు. కానీ నేడు బడ్జెట్ లో వాటికి సంబంధించిన కేటాయింపులు కనిపించడం లేదు. మేనిఫెస్టోలో పెట్టిన ఏ అంశాన్ని అమలు చేసే పరిస్థితి లేదు. మహాశక్తి పథకంపై ఎంతో గొప్పగా చెప్పుకున్నారు. గత బడ్జెట్ లో మహాశక్తి పథకానికి నిధులు కేటాయించామంటూ హోంమంత్రి ఆర్భాటంగా సభలో మాట్లాడారు. గత బడ్జెట్ లోనూ, ఈ రోజు పూర్తిస్థాయి బడ్జెట్ లోనూ ఈ పథకానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఉచిత బస్సు ప్రయాణం అన్నారు. ఈ బడ్జెట్ లో దానికి సంబంధించిన ఊసే లేదు. తల్లికి వందనం, రైతుభరోసాకు అరకొర నిధులు కేటాయించారు. తల్లికి వందనం అమలుకు రూ.12,000 కోట్లు కావాలి. కానీ వారు తాజా బడ్జెట్ లో కేవలం 9,400 కోట్లు కేటాయించారు. జగన్ గారు సీఎంగా కొనసాగి ఉన్నట్లయితే గత ఏడాదితో పాటు ఈ ఏడాది కూడా ఈ పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు డబ్బు జమ అయ్యేది. కానీ గత ఏడాది తల్లికి వందనంను కూటమి ప్రభుత్వం ఎగ్గొట్టింది. ఈ ఏడాది కూడా పూర్తి స్థాయిలో కాకుండా తక్కువగానే కేటాయింపులు చేశారు. గత ఏడాది ఆలస్యంగా పెట్టిన బడ్జెట్ లో తల్లికి వందనం కోసం రూ. 5,387 కోట్లు కేటాయించారు. ఆ నిధులు ఏమయ్యాయి? దీపం పథకంపై గత బడ్జెట్ సమావేశాల్లో చాలా గొప్పలు చెప్పారు. రాష్ట్రంలో దీపం పథకం కింద అర్హులైన లబ్ధిదారులు 1.55 కోట్ల మంది ఉంటే, వారిని 90 లక్షలకే కుదించారు. అంటే ఎంత దారుణంగా ప్రజలను మోసం చేశారో అర్థం చేసుకోవాలి. దీనికి గానూ రూ.4వేల కోట్లు అవసరం అయితే కేవలం రూ.2601 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ పథకానికి తూట్లు పొడిచారు. సున్నావడ్డీ కింద పదిలక్షల రూపాయల వరకు రుణాలు ఇస్తామ న్నారు. ఈ బడ్జెట్ ను చూస్తే రాష్ట్ర పాలన తిరోగమనంలోకి వెడుతోంది. - సంక్షేమానికి కేటాయింపులు ఏవీ?: బొమ్మి ఇజ్రాయే ల్, ఎమ్మెల్సీఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు గానూ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఏ మేరకు కేటాయింపులు చేసిందో ఈ బడ్జెట్ లో స్పష్టత ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి. ఆర్భాటంగా రూ.3.20 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం అప్పులతో ముంచేసిందంటూ ఆరోపణలు చేస్తున్నారు. ఈ బడ్జెట్ సమావేశాల నాటికే రూ.1.19 లక్షల కోట్లు అప్పులు చేశారు. వీటిని ఏ పథకానికి వినియోగించారు? ఎన్నికల్లో ప్రతి విద్యార్థికి రూ.15వేలచొప్పున తల్లికి వందనం ఇస్తామన్నారు. గత ఏడాది పూర్తిగా ఎగ్గొట్టారు. ఈ ఏడాది కూడా తక్కువగా కేటాయింపులు చేశారు. చేనేత కార్మికులు సంబంధించిన కేటాయింపులు లేవు. పేదల ఇళ్ళస్థలాలు, పక్కగృహాల పైనా ఎక్కడా కేటాయింపులు కనిపించలేదు. ఈ పాలనను ప్రశ్నిస్తుంటే రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారం కేసులు పెడుతున్నారు. - ఉద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం: పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీగత ఏడాది ఎన్నికల సందర్భంగా ఉద్యోగులు, నిరుద్యోగులను కూటమి పార్టీలు హామీలతో ఆకట్టుకున్నారు. 2019లో జగన్ గారు ఉద్యోగు లకు 29 శాతం ఐఆర్ ప్రకటించారు. 23 శాతం పీఆర్సీని ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మంచి ఐఆర్ ఇస్తామని, పీఆర్సీని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్ లో ఐఆర్ ప్రకటిస్తారు, పీఆర్సీ కోసం కమిటీ వేస్తారని అందరూ ఆశగా ఎదురుచూశారు. కానీ ఎక్కడ దానిపై ప్రస్తావన లేదు. నిరుద్యోగులకు సంబంధించి మెగా డీఎస్సీ అని ప్రకటించి, ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. కొత్త ఉద్యోగాల గురించి ఎక్కడా ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. నిరుద్యోగులకు ఇస్తామన్న భృతిపై కేటాయింపులు లేవు. విద్యార్థులకు గత ఏడాదికి సంబంధించి మూడు క్వార్టర్ల బకాయిలను కూడా చెల్లించలేదు. ఇప్పటి వరకు ఆరు క్వార్టర్ల ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో పెట్టారు. పరీక్షలు పూర్తవుతున్న నేపథ్యంలో బకాయిలు ఉన్నాయంటూ విద్యాసంస్థల యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. రాష్ట్రం అప్పుల పాలయ్యిందని గత ప్రభుత్వంపై నిందలు వేశారు. ఈ రోజు బడ్జెట్ లో జగన్ గారు 2023-24 లో కేవలం రూ.79 వేల కోట్లు మాత్రమే అప్పులు తీసుకువచ్చారని రాశారు. అన్ని పథకాలు అమలు చేసిన తరువాత కూడా చేసిన అప్పులు ఇవి. కానీ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలకు గానూ ఏ పథకాన్ని అమలు చేయకుండానే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.04 లక్షల కోట్లు అప్పులు చేస్తామని, గత ఏడాది రూ.98,576 కోట్లు అప్పులు చేశామని బడ్జెట్ లో ప్రకటిం చారు. బడ్జెట్ లోని డొల్లతనంపై సభలో నిలదీస్తాం. - 3వ తేదీన వీసీల బలవంతపు రాజీనామాలపై ఆధారాలు బయటపెడతాం రాష్ట్రంలో వీసీల రాజీనామాలపై మంత్రి నారా లోకేష్ కు ఆధారాలు ఇస్తామని చెప్పాం. పంతొమ్మిది మంది వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించారు. మూడో తేదీన అన్ని ఆధారాలను సమర్పించబోతున్నాం. వీసీలు ఇచ్చిన రాజీనామాల్లో ఏపీ ప్రభుత్వం నుంచి సూచనలు, ఉన్నత విద్యామండలి చైర్మన్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రాజీనామా చేస్తున్నట్లు రాశారు. బలవంతంగా చేయించారనేది దానిని బట్టి అర్థమవుతోంది. వీసీల వద్దకు వెళ్లి టీడీపీ గుండాలు బెదిరించి రాజీనామాలు చేయించారు. దీనికి సంబం ధించిన వీడియోలను కూడా సమర్పిస్తాం. ఈ ఘటనలపై మీడి యాలో వచ్చి కథనాలు, వీడియోలను కూడా అందచేస్తాం. రెండు రోజుల్లో రాజీనామా చేయాలంటూ ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించారు. దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. వీసీలపై దాడులకు తెగబడిన వారికి నామినేటెడ్ పదవులు కూడా ఇచ్చారు

## ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పెడుతున్న పలాస రైల్వే ఆర్ఓబి వంతెన

ప్రజాభూమి పలాస:

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కి కింజరాపు రామ్మోహన్ నాయుడు కి మరియు ఎంఎల్ఏ గౌతు శిరీష కి ప్రత్యేక ధన్యవాదాలు





ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న పలాస రైల్వే ఆర్ఓబి వంతెన పట్టువదలని విక్రమార్కుడు లాగ పలాస నియోజవర్గానికి నిధులు రాబడుతున్న గౌతు శిరీష పలాస నియోజకవర్గ అభివృద్ధి కల్పవల్లి గౌతు శిరీష ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న పలాస రైల్వే ఆర్ఓబి వంతెన పనులకు సంబంధించి 46.64 కోట్ల సవరించిన అంచనాలతో పూర్తిగా రైల్వే శాఖ చేపట్టేలా కృషిచేసిన మన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కి, అలాగే ఈ పనులకు నిధులు మంజూరు చేసిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి కి మరియు రైల్వే శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు అలాగే ఈ అభివృద్ధి కోసం సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ముఖ్యంగా మన ఎంఎల్ఏ గౌతు శిరీష కి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈశ్వరరావు మరియు రమణ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ నెల 10 తేదిన. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవి ని ఢిల్లీలో కలిసి ఈ ఆర్ఓబి సమస్య మీద వినతి పత్రం అందించడం జరిగింది అలాగే ఈ ఏడాది ఫిబ్రవరి నెల 3 తేదిన జనరల్ మేనేజర్ పరమేశ్వర్ పంక్వాల్ కి మరొక్కసారి ఈ సమస్యను ఎంఎల్ఏ శ్రీమతి గౌతు శిరీష గారు వివరించడం జరిగిందని తెలిపారు. గౌతు శిరీష పలాస నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా చెరుపువేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, శిరీషమ్మ అభివృద్ధిలో కల్పవల్లి అని అన్నారు.

అక్టోబర్,

3 శనివారం మార్చి 1, 2025
Saturday, March 1, 2025
ప్రజాభూమి
ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

## మానవ జీవన మనుగడ, వికాసానికి విజ్ఞాన శాస్త్రం పట్టుకొమ్మలాంటిది

### - ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యోగాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారముగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు భౌతిక, రసాయన శాస్త్ర విభాగాలు మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యోగాంజనేయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సంక్షేమం కోసం, వైజ్ఞానిక శాస్త్ర ప్రాముఖ్యతను గుర్తించుకొనుటకు, క్రొత్త సాంకేతిక పరిజ్ఞానాల అమలు, సైన్స్ అభివృద్ధికి సంబంధించిన అంశాలను వివరించుటకు ఈ ప్రత్యేక దినాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసినదని తెలియజేశారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర మాట్లాడుతూ ప్రపంచీకరణలో ఎదురయ్యే సవాలులలో వాతావరణ మార్పులు, శక్తి సమతుల్యత, ఆహార భద్రత, ఆరోగ్య సంరక్షణ వంటి విషయాల్లో పరిష్కారాల కోసం సైన్స్ యొక్క పరిశోధనలు విస్తృతం కావాలని తెలియజేశారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం వికసించాలి అంటే ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అవగాహన కలిగి పరిశోధనలో ముందుకు రావాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి మల్లేశ్వరమ్మ, డాక్టర్ కే సతీష్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా చదివినప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలం

ప్రజాభూమి, వేంపల్లె



ప్రణాళిక బద్ధంగా చదివినప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలమని ఆర్యవైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) అధ్యక్షులు బైరిశెట్టి వెంకటసునీల్ కుమార్, మహిళా విభాగ్ అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ, మోటివేషనల్ ట్రైనర్ లు మిట్టా శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని తల్లిశెట్టి శేషమ్మ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఆర్యవైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) మరియు ఆవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా మోటివేషన్ ట్రైనింగ్, కెరియర్ గైడెన్స్ లో ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన వేంపల్లె పట్టణానికి చెందిన మిట్టా శ్రీకాంత్ విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లడం ఎలా, లక్ష్యాన్ని సాధించడం కోసం ఎలా పని చేయాలి, పరీక్షలలో పాటించవలసిన నియమాలు, ఇలాంటి మరెన్నో విలువైన సమాచారాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అవోపా,అవోపా మహిళా విభాగ్ ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, కార్యవర్గ సభ్యులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా సైన్స్ డే దినోత్సవం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పట్టణంలోని శ్రీ వైష్ణవి పాఠశాల నందు సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న రోజు సందర్భంగా జాతీయ సైన్స్ డే దినోత్సవ కార్యక్రమ%శీ%ను ప్రైవేట్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎస్. కళ్యాణ చక్రవర్తి, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా కళ్యాణ చక్రవర్తి, సుధాకర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసులో కాంతికి సంబంధించిన ధర్మాలపై సివి రామన్ పరిశోధన మొట్టమొదటిసారిగా నిర్వహించారు. కరెస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ మొదటగా రామన్ ఇంగ్లాండ్ నుండి తిరిగివస్తూ ఓడలో ప్రయాణించేటప్పుడు ఆకాశము సముద్రపు నీరు నీలిరంగులో ఉండడాన్ని గమనించారు. అప్పటివరకు ఆకాశం నీడ సముద్రంపై పడటం వల్ల నీలిరంగులో నీరు ఉన్నాయి అనుకునేవారు కానీ సముద్రపు నీటి గుండా కాంతి ప్రవహించేటప్పుడు కాంతి పరిక్షేపణం చెందటం కారణమని రామన్ గ్రహించారు. ఇలా ఆయన పరిశోధనల గురించి విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించి పరిశోధన అధ్యాపకులు శాస్త్రవేత్తలు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు పాఠశాల పౌడర్ రామాంజనేయులు యాజమాన్యం రామకృష్ణ, కళ్యాణి మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చైతన్య స్కూల్ లో నేషనల్ సైన్స్ డే






ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట శ్రీ చైతన్య స్కూల్ నందు శుక్రవారం నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, రాజమండ్రి శ్రీ చైతన్య జోనల్ ఏజీఎం ఎంవి సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రామానుజన్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు .స్కూల్లో విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రాజెక్టులు అందర్నీ ఆకట్టుకున్నాయని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్, జగ్గంపేట శ్రీ చైతన్య ప్రిన్సిపల్ జి. శ్రీనివాస్ ,డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జ్ దుర్గాప్రసాద్, ఏవో సత్యనారాయణ స్కూల్ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మాజీ తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ వర్ధంతి నివాళి అర్పించిన ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు జగ్గంపేట వాసవి క్లబ్, వనిత క్లబ్, వాసవి బిటెక్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు, భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) ముఖ్యఅతిథిగా హాజరై బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుడు స్వాతంత్ర భారతదేశానికి తొలి రాష్ట్రపతిగా సేవలందించి భారతదేశ అభివృద్ధికి సహకరించి ప్రజలకు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మానేపల్లి రామానుజ, వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ పొట్టి రాజేష్, వాసవి క్లబ్ ట్రెజరర్ నిట్టాల శ్రీనివాస్, తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్ మతంశెట్టి సాయిబాబా, ఉద్దగిరి కామేశ్వరరావు, కాకి ఆనందకుమార్, కాకి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి దేవస్థానం పరిధిలో వున్న షాప్ యజమానులు పాత బకాయిలు త్వరగా చెల్లించండి

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాములవారి మఠము నందు బంకులు మరియు సత్రములు లీజు ధారులకు తెలియ జేయట ఏమనగా 2022-2023 ఆర్థిక సంవత్సరము నుండి 2024-2025 సంవత్సరమునకు (01-04-2022 నుండి 31-03-2025 ) వరకు మఠమునకు సంబందించి సర్వేనెంబరు 448 విస్తీర్ణం 7-18 సెంట్లు స్థలములో ప్రవేటు సంప్రదింపులు ద్వారా మఠము యాజమాన్యం వారి అనుమతితో శ్రీయుత కమీషనరు, దేవదాయశాఖ ఆర్.సి.నెం. డిపి 1/ 25030/51/2022 తేది. 26-12-2022 ప్రకారము వారి ఆమోదపు ఉత్తర్వులు పొందడము జరిగినది. ప్రస్తుతము మఠమునకు లీజు కలిగి షాపులు నిర్వహిస్తున్న యజమానులు మఠమునకు సక్రమముగా బాడుగలు చెల్లించడము లేదు. తేది.10-03-2025 లోపల మీరు చెల్లించవలసిన బకాయిలు మొత్తము మఠము కార్యాలయము నందు చెల్లించి తగిన రసీదు పొందవలసినదిగా కోరుచున్నాము. అట్లు చెల్లించని యెడల తదుపరి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు ముందస్తుగా అగ్రిమెంట్లు చేయుటకు మఠము అంగీకరించదు. అటులనే ఆషాపులకు సంబందించి బహిరంగ వేలము పాట నిర్వహించి సదరు స్థలమును ఇతరులకు ఇచ్చుటకు ప్రకటించబడుతుంది. కావున మఠం యాజమాన్యం చూచించిన గడవు లోపల చెల్లించవలసినదిగా హెచ్చరించడమైనది. దేవాదయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మరియు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పత్రిక ములకం గా తెలుపటం అయినది.

## శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవరుచు కోవాలి

### మనిషి మనుగడకు సైన్స్ మూలాధారం ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథం,ఆలోచనలతో ముందుకు సాగాలని, సృజనాత్మక ఆవిష్కరణలు చేసి గొప్ప మేధావులు గా,శాస్త్రవేత్త లుగా ఎదగా లని ప్రధానోపా ధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి అభిలాషించారు. సైన్స్ ఉపాధ్యాయులు పి.సనా వుల్లా, ఫిర్దోస్ జహాన్ ల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భం గా ఏర్పాటు చేసిన వేడుకలలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమైనవి, సైన్స్ పై ప్రతి ఒక్కరూ అభిలాషను పెంచుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్త సర్.సి.వి.రామన్ లాంటి గొప్ప వ్యక్తులు గా ఎదగాలని కోరారు.. ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథం తో సత్యా,అసత్యాల పరిశీలించాలని, మూఢ నమ్మకాల జోలికి వెళ్ళకుండా వాస్తవానికి గమనించాలని, నేడు విద్యావంతులు కూడా అంధ విశ్వాసాలను పాటిస్తున్నారని..ఇది మంచి పరిణామం కాదని హితవు పలికారు.తర్వాత హైస్కూల్ నందు సైన్స్ మేళాను ప్రారంభించారు. విద్యార్థులు తమకు నచ్చిన శాస్త్రవేత్తలు, నిజ జీవితంలో సైన్స్ అవశ్యకత పై చాలా చక్కగా నమూనాలు, ప్రాజెక్టులు ను ఎంతో గొప్ప ప్రదర్శిం చారు.వాటిని విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించి అభినందించారు.జాతీయ సైన్స్ దినోత్సవంసందర్భంగా చక్కని సైన్స్ ప్రదర్శన కు కృషి చేసినసైన్స్ ఉపాధ్యాయులు పి.సనావుల్లా, ఫిర్దోస్ జహాన్ లనుఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలకు, చక్కని సైన్స్ ప్రాజెక్టు లను తయారు చేసిన విద్యార్థులకు ప్రసంశా పత్రాలను, మెడల్స్,మెమెంటోలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు , అబ్దుల్ లతీఫ్, లలిత, శ్రీదేవి, ఇక్బాల్, నరసింహా, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రతా పథకంగా గుర్తింపు పొందిన పాత పెన్షన్ విధానం అమలు చేయా యస్ టియు డిమాండ్.

ప్రజాభూమి పోరుమామిళ్ల:



మెర్కర్స్ ఇండెక్స్ అనుసరించి ప్రపంచంలోనే అత్యంత మెరుగైన సామాజిక భద్రతా పథకంగా భారత పాత పెన్షన్ స్కీమ్ గుర్తింపు పొందింది.ఈవిధానంలో ఉద్యోగి పదవీ విరమణ పొందేనాటికి అతని సర్వీసును బట్టి అతడి వేతన సవరణలను అతడు పొందే ఆర్థిక ప్రయోజనాలను సర్వీసులో చేరేటపుడు లెక్కపెట్టవచ్చు.దీనిని నిర్వచితవిధానం అంటారు.అదే కొత్త పెన్షన్ విధానాన్ని అనిర్వచిత విధానం అంటారు.ఈ విధానంలో ఉద్యోగి జీతం నుండి పది శాతం సొమ్ము మినహాయించి, దానికి పది లేదా కొద్ది శాతం సొమ్మును ప్రభుత్వం జమచేసి ఆ సొమ్మును వివిధ రకాల స్టాక్ మార్కెట్ తో అనుసంధానం మైన పెన్షన్ ఫండ్ లో పెట్టుబడిగా పెడుతుంది.దీనినంతటినీ నిర్వహించే పి.ఎఫ్.అర్.డి.ఎ నిబంధనలో మనం దాచుకున్న అంత సొమ్మును సదరు ఉద్యోగికి ఖచ్చితంగా చెల్లిస్తామనే నిబంధనలు ఎక్కడా లేకపోవడం గమనార్హం .ద్రవ్యోల్బణం, లోటు బడ్జెట్, ఆర్థిక మాంద్యం తదితర కారణాలు చూపిస్తూ భవిష్యత్తులో ప్రభుత్వం తాను జమచేసే సొమ్ములో కోత విధించొచ్చు. కావున సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.వి.చంద్ర చూడ్ పెన్షన్ ప్రయోజనాల మీద నడిచిన కేసులో తీర్పునిస్తూ పెన్షన్ అనేది బ్రతిమాలితే ఇచ్చేది కాదని అది ఉద్యోగులు చట్టబద్ధంగా పొందవలసిన హక్కు అని చెప్పారు.కాబట్టి ప్రభుత్వాలు షరతులతో కూడిన సిపి యస్,జిపియస్,యుపియస్, లాంటి సిపి యస్ ఉద్యోగులకు భరోసా లేని పింఛన్ పథకాలు రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని యస్ టియు సిపి యస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.

## కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు,మనిషిలో పట్టుదల ఉంటే ఏమైనా సాధించగలరు

### -డిప్యూటీ డియం అండ్ హెచ్ ఓ

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం




మనిషిలో పట్టుదల అనేది ఉంటే ఏమైనా సాధించగలరని అందువల్ల ప్రతి ఒక్క ఉద్యోగి తన విధులు పట్ల పట్టుదలతో నిర్వహించాలని బద్వేల్ డివిజన్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మల్లేష్ కోరారు. బ్రహ్మంగారిమఠం మండలం,పలుగురాళ్లపల్లె పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ చెన్నకేశవరావ్ ఉన్నత చదువులకై వెళుతున్న సందర్భంగా పలుగురాళ్లపల్లె పిహెచ్సి లో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ చెన్నకేశవరావ్ పలుగురాళ్లపల్లె పీహెచ్సీలో విధులు నిర్వహిస్తూ ఉన్నత చదువులకు ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు.పీజీ కోర్సులో రేడియాలజీ డిపార్ట్మెంట్ రావడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు.అందుకే ప్రతి ఒక్క ఉద్యోగి తమ విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తే వాటికంతట అవి మనం ముంగిటకు వస్తాయని ఆయన అన్నారు.ఉన్నత విద్యకు వెళుతున్న డాక్టర్ చెన్నకేశవరావుకు డిప్యూటీ డిఎంహెచ్వో మల్లేష్ అలాగే వైద్య సిబ్బంది పూలమాలలతో, ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్,డాక్టర్ జోష్ణ తదితరులు ప్రసంగించారు.అలాగే టేకురుపేట,బి.కోడూరు, బద్వేలు పీహెచ్సీ డాక్టర్లు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీహెచ్వో పీరయ్య,సూపర్వైజర్ పుష్పరాజ్,బి. వెంకటేశ్వర్లు,రామతీర్థం, మాధవ,క్రిస్టఫర్,శ్రావణ్ కుమార్,రెడ్డి ప్రసాద్,వెంకట్ రెడ్డి,పలుగురాళ్లపల్లె ఏఎన్ఎంలు,సిహెచ్ఓలు, ఆశ వర్కర్లుతదితరులు పాల్గొన్నారు.

## జీవిత లక్ష్యం వైపు అడుగులు వేస్తే విజయం తథ్యం

ప్రజాభూమి, పులివెందుల





ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యం వైపు అడుగులు వేస్తే విజయం పెద్దమని,సమయాన్ని, అందుబాటులో ఉన్న వనరులను అంది పుచ్చుకోవాలని విశ్రాంత జిల్లా ఆరోగ్య, విద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్) ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గంగిరెడ్డి ల అధ్యక్షత న స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో పబ్లిక్ పరీక్షలకు హాజరవబోతున్న 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు విశ్రాంత జిల్లా ఆరోగ్య, విద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ రెడ్డి పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి జయించడం ఎలా అనే అంశం పై అవగాహనా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ లక్ష్య సాధనకు విశ్లేషణత్మాకమైన ఆలోచన తోడైతే విజయం సాధించడం చాలా సులువు అని, ఉన్న సమయా న్ని, వనరులను సద్వినియోగం చేసుకొంటూ భావోద్వేగాలను నియాంత్రించుకొంటూ స్వీయ అవగాహనతో తనలోని బలహీనతలను, బలాలు గా మలచుకోవడానికి అవకాశాలను సద్వినియో గం చేసుకొంటూ విద్యార్థి ఎంచుకున్న జీవిత లక్ష్యం వైపు అడుగులు వేస్తే విజయం తధ్యం అన్నారు. పరీక్షల సమయంలో అనవసరం అయిన ఆలోచ నలు విడనాడి మనసును అదుపులో పెట్టుకుని తగినంత నిద్ర మరియు పోషకాహారాలు తీసుకొం టూ యోగ, ధ్యానం తో ఒత్తిడిని జయించవచ్చు అని, ఒత్తిడిని జయిస్తే విజయం సాధించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమం లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## దర్జీ ఉంటేనే దర్జా

### బట్టలు అందంగా మలచి మన అందాన్ని పెంచేవాడు

### ఆత్మగౌరామాన్ని కాపాడే దర్జీ చైర్మన్ ,మాజీ డైరెక్టర్

ప్రజాభూమి, పులివెందుల



దర్జీ ఉంటేనే దర్జాని రాష్ట్ర వాల్మీకి సంఘ మాజీ డైరెక్టర్ అంబక పల్లె నారాయణస్వామి, చైర్మన్ వరప్రసాద్ లు అన్నారు. శుక్రవారం పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న ఉమంతి టైలర్ షాపులో ప్రొప్రేటర్ నాగిరెడ్డి, అధ్యక్షుడు బాదుల్లా, శివారెడ్డి లు ఏర్పాటుచేసిన టైలర్స్ దినోత్సవం కేకును ముఖ్యఅతిథిగా హాజరైన అంబకపల్లె నారాయణస్వామి, చైర్మన్ వరప్రసాద్ లు విలియమ్స్ హౌ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి టైలర్ లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ నేను ఒక టైలర్ కుటుంబం లో నుంచే వచ్చాననిఆయన అన్నారు. లోమడ నారాయణస్వామి 9 మంది సంతానం ఉన్నప్పటికీ వారిని టైలరింగ్ చేసే పెంచి పోషించారన్నారు. దర్జీ ఉంటేనే ఎవరైనా దర్జాగా బతకచని ఆయన అన్నారు. సాధారణ మానవుని నుంచి రాజకీయ నాయకుడు వరకు దర్జీ వారికి కొలతలు తీసుకుని వారికి నచ్చిన రీతిలో బట్టలు కుట్టి ఇస్తారన్నారు. అనంతరం చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ అన్నారు బట్టలను అందంగా మలచి మన అందాన్ని పెంచేవాడు ఆత్మగౌరవాన్ని కాపాడే వాడే దర్జీ 1986లో విలియమ్స్ హౌ 11 నెలల పాటు ఎంతో శ్రమించి కష్టపడి ఫిబ్రవరి 28న కుట్టు మిషన్ ను అప్పటినుండి ఈ కుట్టు మిషన్లు వినియోగం లేక ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న దర్జీల దినోత్స వాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చింద న్నారు. కాలక్రమమైన టెక్నాలజీ పెరగడంతో గుండీలు , కాజాలు వేసేందుకు కూడా మిషన్లు వచ్చాయన్నారు. పూర్వం పెద్దలు గంటల తరబడి కాజాల, గుండీలు సూదితో వేసేవా రన్నారు. ప్రభుత్వం దర్జీలను ఆదుకోవాలని ఆయన అన్నా రు. అనంతరం చైర్మన్ వరప్రసాద్, నారాయణ స్వామి ని టైలర్లు దుష్యాల్వాలతో,పూలహారలతో అనంతరం టైలర్లకు స్వీట్లు పంపిణీ చేసి, అల్పాహా రాన్ని వారు వడ్డించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి నూర్ భాషా సంఘ అధ్యక్షులు రసూల్, సోపాల వీర ,టైలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# ఏజెన్సీలో ఇళ్ల నిర్మాణం కోసం జియో టాకింగ్

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో ఇల్లు నిర్మాణం కోసం లబ్ధిదారుల ఇంటి వద్ద జియో టాకింగ్ చేస్తున్నట్లు పోలవరం శాసనసభ్యులు బాలరాజు చెప్పారు. జీలుగుమిల్లి మండలంలోని తాటి ఆకలి గూడెం పంచాయతీలో గల బర్రింకలపాడు కాలనీలో జియో టాకింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కరక వెంకటలక్ష్మి నివాసం వద్ద సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహింప చేశారు. నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి జియో టాకింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కె కోట డిగ్రీ కళాశాలలోఘనంగా "జాతీయ సైన్స్ దినోత్సవం"

ప్రజాభూమి, కామవరపుకోట




స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు సైన్స్ విభాగం ఆధ్వర్యంలో "జాతీయ సైన్స్ దినోత్సవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ సర్ సి.వి. రామన్ భౌతిక శాస్త్రంలో విశేషమైన కృషి చేయడంతో పాటు రామన్ ఎఫెక్ట్ కనుగొని విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణకు నాంది పలికిన గొప్ప శాస్త్రవేత్త , నోబెల్ బహుమతి గ్రహీత అనియు సి వి రామన్ చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా సైన్స్ విద్యార్థులు నిర్వహించిన రసాయన శాస్త్రం నమూనాలు మరియు జువాలజి విభాగం సంబంధించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ క్యూ ఎ సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ ఉమతో పాటు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వేదిక దుష్ప్రచారం చేస్తే చట్టరీత్యా తగు చర్యలు - పోలవరం శాసనసభ్యులు.

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలు రద్దు అవుతాయని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మోసం చేస్తుంది అనిఏజాన్సీ చట్టాలపై వస్తున్న ఆరోపణలపై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఈ సట్టాలపై యాగం చేస్తున్న ప్రతి ఒక్కరు చట్టం ముందు నుంచే పెడతామని హెచ్చరించారు. గిరిజనలకు సంబంధించి ప్రత్యేక చట్టాలను రద్దు పరుస్తారాని కూటమి ప్రభుత్వం పై కొందరు విష ప్రచారం చేసి అలజడి సృష్టిస్తున్నారు. ప్రభుత్వం ఏజన్సీ చట్టాలని అమలు పరచడం లో చిత్తశుద్ధిగా వ్యవహారిస్తుంది. గిరిజనులు అలాగే ఏజన్సీ ప్రాంతం అంటే ఎన్ డి ప్రభుత్వానికి గౌరవం ఉందని అన్నారు. సామాజిక మాద్యమాల్లో ప్రభుత్వం పై గిరిజన చట్టాలు గురించి అపోహాలు సృష్టిస్తున్న వారిపై చర్యలకు ఆదేశించాం. తస్మాత్ జాగ్రత్త - అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారు బర్రింకలపాడు లో మీడియా ముఖంగా తెలియపరిచారు. కార్యక్రమంలో మండల జనసేన ప్రెసిడెంట్ పసుపులేటి రాము , బుట్టాయిగూడెం మండలం ప్రధాన కార్యదర్శి పూణేమ్ రాజా పాల్గొన్నారు.

# ప్రయోగశాల నుండి విద్యార్థులు మేధాశక్తి బయటపడుతుంది సైన్సు ఉపాధ్యాయిని అమల


ప్రజాభూమి, జీలుగుమిల్లి




ప్రయోగశాల నుండి విద్యార్థులలోని మేధాశక్తి బయటకు వస్తుందని సైన్స్ ఉపాధ్యాయిని పెనుబెల్లి అమల అన్నారు. భారత రత్న,నోబెల్ బహుమతి గ్రహీత సర్ సీవీ రామన్, భౌతిక శాస్త్ర విజ్ఞాన రంగంలో... అనేక పరిశోదనలు జరిపి,"రామన్ ఎఫెక్ట్ "ద్వారా.. ప్రపంచానికి... చాటి చెప్పిన మహనీయుడ ని,, ప్రయోగాల ద్వారానే విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి కలిగించాలని... ఆ దిశ లో ఉపాధ్యాయలు కృషి చేయాలనీ సైన్స్ ఉపాధ్యాయని పెనుబల్లి అమల పిలుపునిచ్చారు. నేడు వంకవారి గూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు " జాతీయ సైన్స్ దినోత్సవం " సందర్భంగా పాఠశాల ప్రయోగాశాల లో ప్రయాగాల (ల్యాబ్ )ఆవశ్యకత చెప్పారు. ఈ కార్యక్రమంలో వేదుల జనార్ధన్, పాఠశాల ప్రధానాచార్యులు ఎంఎస్ సుబ్రహ్మణ్యం, కే గౌరి శ్రీ,, వి కామేశ్వరి, సాయి జగదాంబికా, భవాని, మనోహర్ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అత్యున్నత ప్రతిభావంతుడు డాక్టర్ సర్ సీవీ రామన్.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



సముద్రం నీలిరంగులో ఎందుకుంటుంది? ఆకాశం నీలి రంగులోనే ఉండటానికి కారణం ఏంటి? పగలు నక్షత్రాలు ఎందుకు కనపడవు.? ఇలాంటి ప్రశ్నలకు తన పరిశోధనలతో శాస్త్రీయంగా నిరూపించిన అత్యున్నత ప్రతిభావంతుడు డాక్టర్ సర్ సీవీ రామన్ అని, చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ అన్నారు. చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఫిజిక్స్ విభాగం అధ్వర్యంలో నిర్వహించిన్నట్లు, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ శుక్రవారం తెలియజేసారు. ఈకార్యక్రమంలో ముల్లి శేఖర్ మాట్లాడుతూ సి.వి రామన్ యావత్ భారత దేశం గర్వపడే విధంగా రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతాన్ని ఆవిష్కరించారన్నారు.




ఈ సిద్ధాంతం వలన శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ నేడు భారత్ అత్యున్నత స్థాయికి చేరిందన్నారు. కృషి, పట్టుదల సునిశిత పరిశీలన, ఏదైనా సాదించాలి అనే పట్టుదల ఉన్నప్పుడే యువత సైన్స్ రంగంలో ముందుకు వెళ్ళగలుగుతుందన్నారు. ఫిజిక్స్ అధ్యాపకులు యం.నాగ మోహన్ రావు మాట్లాడుతూ సి.వి.రామన్ ఆలోచన విధానం ద్వారా నేడు మనదేశానికి నూతన శాస్త్ర సాంకేతిక పరికరాలు వచ్చాయనీ తెలిపారు. అర్ధశాస్త్రం విభాగాధిపతి జి.వెంకటరావు మాట్లాడుతూ కేవలం 200 రూపాయలు ఖర్చుతో నోబెల్ బహుమతి పొందిన గొప్ప శాస్త్ర వేత్త సీ.వి.రామన్ అని కొనియాడారు. వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ వై పద్మ మాట్లాడుతూ సివి రామన్ను ఆదర్శంగా తీసుకోని విద్యార్థులు ముందుకు వెళ్ళాలన్నారు. కంప్యూటర్ అధ్యాపకులు నూనె రమేష్ మాట్లాడుతూ సైన్స్ మరియు ప్రకృతిని అనుసంధానం చేసుకుంటూ నేటి యువత క్రొత్త క్రొత్త ఆవిష్కరణలు చెయ్యాలన్నారు. ఈ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తాము తయారుచేసిన వివిద మోడల్స్ ను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు జి. హారతి, యస్. అప్పనమ్మ, కె శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి, జి. సాయికుమార్, రాజబాబు, బి.శ్రీనివాసరావు తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ప్రాంతంలో72% ఓటింగ్: కూటమి అభ్యర్థి పేరాభత్తులు గెలుపు ఖాయం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఎన్డీఏ అభ్యర్థి పెరా బత్తుల రాజశేఖర్ గెలుపు ఖాయమని పోలవరం శాసనసభ్యులు సిరి బాలరాజు అన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి న నేపథ్యంలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా రాజశేఖర్ అఖండ మెజారిటీతో గెలుస్తారని జోష్యం చెప్పారు. గడచిన ఆరు నెలలలో అభివృద్ధిని చూసి పార్టీకి ఓటేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎడ్యుకేషన్ మినిస్టర్ లోకేషన్ సారథ్యంలో ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందని అన్నారు. ఎప్పుడూ లేనివిధంగా ఏజెన్సీ ప్రాంతంలో 72% ఓటింగ్ జరగడం ఇదే ప్రథమ అని ఆయన అన్నారు. ఎన్డీఏ అభ్యర్థిని ప్రజలు ఆశీర్వదించారని అన్నారు. ఈ సమావేశంలో జీలుగుమిల్లి మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము, బుట్టాయిగూడెం మండల జనసేన అధ్యక్షులు పూనం రాజు, గిరిజన నాయకులు కురం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బి.సి కాలనీ మొత్తాన్ని ఒకే యూనిట్గా చేసి పేపర్ నోటిషికేషన్ ఇప్పించండి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





రేఖపల్లి రెవెన్యూ గ్రామనికి సంబంధం లేకుండా వి.ఆర్.పురం బి.సి కాలనీలోని రోడ్డుకు ఒక వైపు ఉన్న 111 కుటుంబాలు, మరోవైపు ఉన్న 98 కుటుంబాలను మొత్తం 209 కుటుంబాలను ఒకే యూనిట్గా చేసి 41.15 కాంటూరులో చేర్చి 209 కుటుంబాలకు పేపర్ నోటిషికేషన్ ఇప్పించి వి.ఆర్.పురం గ్రామంతో పాటు ట్రక్చర్ వ్యాల్యూ సర్వే చేయించాలని, బీసీ కాలనీ వాసులు జడ్పిటీసి వాళ్ల రంగారెడ్డి శుక్రవారం ధవళేశ్వరం లోని స్పెషల్ కలెక్టర్ కు, ఇరిగేషన్ ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందించారు. ఈసందర్భంగా జడ్పిటీసి మాట్లాడుతూ వి.ఆర్.పురం గ్రామం బి.సి కాలనీ వాసులు వడ్డిగూడెం గ్రామ పంచాయితీకి చెందినవారు. గడిచిన 60 సం?రాలుగా ఇంటి పన్నులు వడ్డిగూడెం గ్రామపంచాయితీ వారికి చెల్లిస్తున్నారు, అయితే వారి ఇండ్ల భూభాగములు రేఖపల్లి రెవెన్యూ గ్రామములో ఉన్నవని వడ్డిగూడెం పంచాయితీలో లేవని అధికారులు చెబుతున్నారు. అయితే తీరి ప్రకారం రేఖపల్లి రెవెన్యూలో ఉన్నా ప్రాక్టికల్గా వి.ఆర్.పురం బి.సికాలనీ ముంపులో ఉన్నది. పోలవరం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు వడ్డిగూడెం గ్రామ పంచాయితీలో ఉన్న అన్ని గ్రామలకు పేపర్ నోటిఫికేషన్ ఇచారని, కానీ అదే పంచాయితీ పరిదిలో ఉన్న వి.ఆర్.పురం బి.సి కాలనీలోని 209 కుటుంబాలను నోటిఫికేషన్ చేర్చలేదని అన్నారు. అట్లాగే వి.ఆర్.పురం బి.సి కాలనీ మొత్తం కుటుంబాల సంఖ్య 209 అయితే ఈ కుటుంబాలలో 111 కుటుంబాలు లేడార్ సర్వేలో ఉన్నాయని, మిగిలిన 98 కుటుంబాలు లేడార్ సర్వేలో లేవని అధికారులు చెబుతున్నారని తెలిపారు. కావున రేఖపల్లి రెవెన్యూ గ్రామనికి సంబంధం లేకుండా మా వి.ఆర్.పురం బి.సి కాలనీలోని 111 కుటుంబాలు మరియు 98 కుటుంబాలను మొత్తం 209 కుటుంబాలను ఒకే యూనిట్గా చేసి 41.15 కాంటూరులో చేర్చి 209 కుటుంబాలకు పేపర్ నోటిషికేషన్ ఇప్పించి వి.ఆర్.పురం గ్రామంతో పాటు ట్రక్చర్ వ్యాల్యూ సర్వే చేయించవలసిందిగా అధికారులను కొరటం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బింగి విష్ణుమూర్తి, మోదుగు వెంకన్నబాబు, ఉంగుటూరు రమేష్, ములకలపల్లి సరోజిని, ముయ్యేటి నాగమణి, గడ్డం కుసుమ తదితరులు పాల్గొన్నారు.

# ఒడిస్సాలో పోలవరం ప్రాజెక్టు కు వ్యతిరేక భారీ నిరసన సభ

**ఆదివాసీలను ముంచే అక్రమ పోలవరం ప్రాజెక్ట్ కట్టవద్దు.**

**మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తో లైవ్ లో వామపక్ష నేతలు ముఖాముఖి.**

**ఒరిస్సాలోని మోటు తాలూకాలో 12 గ్రామ పంచాయతీలలో ఆదివాసీలు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో మునిగిపోతున్నారు.**





ప్రజాభూమి,వి.ఆర్.పురం.

ఆదివాసీలను నిండా ముంచే అక్రమ పోలవరం ప్రాజెక్టును నిర్మించవద్దని, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను కనుమరుగు చేస్తూ అడవి తల్లిని నమ్ముకొని ఉన్న ఊరుని దూరం చేస్తున్న ప్రాజెక్టు తమకు వద్దంటూ, ఒడిస్సా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లా మోటు తాలూకా కేంద్రంలో క్రీడా మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక నిరసన సభ వేలాది మంది నిరసనకారులతో విజయవంతమైనది. తొలుత శబరి పవిత్ర జలాలను గిరిజన స్త్రీలు కుండలతో మోసుకొని వచ్చి రెండు కిలోమీటర్లు దూరంలో ఏర్పాటుచేసిన సభ వేదిక వద్ద ప్రాజెక్టు వ్యతిరేక నిరసన సభ వద్ద జలాభిషేకం చేసి సభ ప్రారంభించారు. తెలంగాణ జానపద నృత్య కళాకారులు డప్పు వాయిద్యాలతో పోలవరం నిరసన గేయాలను ఆలపించారు. గిరిజన సాంప్రదాయ డోలు కొమ్ము నృత్యాలతో నిరసన సభకు విచ్చేసిన నాయకులకు స్వాగతం పలికారు. నిరసన సభను ఉద్దేశించి మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రదీప్ మాంజి, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జే కే సి టి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ, మోటు తాలూకాలోని 12 గ్రామ పంచాయతీలలో తాతల కాలం నుండి భూములను నమ్ముకొని, అడవి తల్లిని ఆసరాగా చేసుకొని జీవిస్తున్న అడవి బిడ్డలైన ఆదివాసీలు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో మునిగిపోతున్నారని, నేటికీ వారికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి భరోసా కల్పించకపోవడం బాధాకరమన్నారు. పక్కనే 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పొరుగు రాష్ట్రం ఆంధ్రాలో ప్యాకేజీ పట్ల ఆ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి ప్యాకేజీ నిధులను తీసుకు వస్తుందని, పునరావాస కార్యక్రమం కూడా ముమ్మరంగా కొనసాగుతుందని తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలో ఆంధ్ర సరిహద్దున ఉన్న మోటు తాలూకా పరిధిలోని ఆదివాసి గ్రామాలు ప్రతి సంవత్సరం వరదలకు ముంపునకు గురై వారి పంటలు ఆస్తులు నష్టపోతున్నారని, వారిని పరిగణలోకి తీసుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఉన్నత న్యాయస్థానాలు కూడా నిర్వాసిత ప్రజలకు పరిహారం ప్యాకేజీ అందించిన తర్వాతే ప్రాజెక్టు కట్టాలని ఖరాఖండిగా తీర్పు చెప్పినా కానీ, దానికి విరుద్ధంగా ప్రభుత్వాలు అక్రమంగా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఆదివాసీలను నట్టేట ముంచుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం తెలంగాణ ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ఆదివాసి రాష్ట్ర నాయకులు చందా లింగయ్య నేరుగా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తో లైవ్ లో మాట్లాడుతూ, ఆదివాసీలు నమ్ముకున్న అడవి తల్లి నీ దూరం చేసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కనుమరుగు చేసే కట్టడం పోలవరం అని, గిరిజనులకు న్యాయం చేయాలని దీనిపై అనేక సమరశీల పోరాటాలు కూడా గతంలో చేయడం జరిగినది అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల ఉనికిని కాపాడే చర్యలు చేపట్టాలని లేకుంటే ఆదివాసీలు అంతా ఏకమై తిరుగుబాటుకు సిద్ధమవుతామని, ఈ సందర్భంగా తెలుపుతూ తాము చేసే పోరాటానికి తమ మద్దతు కావాలని నవీన్ పట్నాయక్ను కోరారు. నాయకుల న్యాయమైన డిమాండ్లకు నవీన్ పట్నాయక్ సానుకూలంగా స్పందించి తమ ప్రభుత్వం అధికారంలో లేకపోయినా కానీ, ప్రతిపక్షంగా శాసనసభలో ఆదివాసీలకు జరిగే అన్యాయంపై ఖచ్చితంగా ప్రశ్నిస్తామని, ఆదివాసీలకు పోలవరం ప్రాజెక్టు వలన కలిగే ముప్పును ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి కేంద్రానికి నివేదిక పంపిస్తామని, ఆదివాసీలు చేసే న్యాయమైన పోరాటానికి తాము ఎప్పుడు అండగా ఉంటామన్నారు. గతంలో కూడా తమ అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వానికి పోలవరం ముంపు విషయంలో లిఖితపూర్వకంగా తెలియజేసి అనంతరం స్వయంగా ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది అన్నారు. ప్రాజెక్టు ప్రభావంతో ముంపుకు గురయ్యే ప్రతి ఒక్కరికి తగిన న్యాయం చేసే వరకు తాను అవిశ్రాంతంగా పోరాటం చేస్తానని గిరిజన హక్కులు కాపాడేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు. అనంతరం పలువురు మాజీ మంత్రులు మాట్లాడుతూ పోలవరం విషయం కేవలం రాష్ట్రానికి కాదని కేంద్ర ప్రభుత్వానికి కూడా బాధ్యత ఉందని, బహుళార్థక ప్రాజెక్టు కట్టడం దేశానికి మంచిదైన ముంపుకు గురయ్యే నిర్వాసిత కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా పరిహారం చెల్లించాలని, నష్టాన్ని అంచనా వేసి అధికారులను ముంపు ప్రదేశాలకు తక్షణమే పంపి సర్వేలు నిర్వహించి నివేదికలకు ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ తరహాలో పరిహారం పునరావాసం కల్పించాలని మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తో లైవ్ లో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మనోజ్ మడకామి, మాజీ మంత్రి పద్మిని ధ్యాన్, మాజీ మంత్రి రవి నారాయణ, కోరాపుట్ పీసీసీ అధ్యక్షులు ఈశ్వర పాణిగ్రహి, ఆమ్ ఆద్మీ మల్కనగిరి అధ్యక్షులు రమేష్ చంద్ర, మాజీ పార్లమెంటు సభ్యులు మొన్న ఖాన్, మాజీ ఎంపీ ప్రతి మాజీ, గ్రామ పెద్దలు ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి ఉమర్ ఆలీషా

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లాపిఠాపురం బహుముఖ ప్రజ్ఞాశాలి - ఉమర్ ఆలీషా అని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా సోదరుడు అహ్మద్ ఆలీషా అన్నారు. శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం, కాకినాడ ఆశ్రమ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ బోట్ క్లబ్ వద్ద గల కవి శేఖర డా. ఉమర్ ఆలీషా స్వామి వారి విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 140 వ జయంతి సభ కు పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు అధ్యక్షత వహించగా, పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా సోదరులు అహ్మద్ ఆలీషా, హుస్సేన్ షా ముఖ్య అతిథులుగా వేదిక పై ఆసీనులై ప్రసంగించారు. . వీరి మాతృభాష తెలుగు కాదు. కానీ తెలుగులో అద్భుత సాహిత్య సంపద సృష్టించి మహాకవిగా విఖ్యాతి పొందా రన్నారు. ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ షా మాట్లాడుతూ ఆధ్యాత్మిక పీఠానికి పీఠాధిపతి అయినప్పటికీ కేవలం ఆధ్యాత్మిక తత్త్వానికే కట్టుబడిపోకుండా సామాజిక రుగ్మతల మీద కలాన్ని కొరడాలా ఝుళిపించిన సంఘ సంస్కరణాభిలాషి ఉమర్ ఆలీషాగారు.. పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు మాట్లాడుతూ భారత శాసనసభలో ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఆంగ్ల ప్రభుత్వం ముందు లోపాలను ఎత్తి చూపించి ప్రజా పక్షపాతియై పోరాడిన ఉత్తమ రాజకీయ నాయకులు ఉమర్ ఆలీషా వారు అని అన్నారు. రిటైర్డ్ ఆర్టిఓ రామచంద్ర రావు మాట్లాడుతూ డా. ఉమర్ ఆలీషా ఎన్నో ఎన్నెన్నో.. వారి సేవలు అమోఘం. వారి కీర్తి అజరామరం. వారి మూర్తి భారతదేశానికే స్ఫూర్తి. అభ్యుదయ రచయితగా, ప్రగతి నిర్దేశకునిగా, మహోన్నత వక్తగా, మానవతావాదిగా, తత్త్వ ప్రవక్తగా, పీఠాధిపతిగా, ఇలా బహుముఖ ప్రజ్ఞావంతుడిగా ఖ్యాతి గడించారు అని అన్నారు. ప్రముఖ పేరడి గాయకుడు బల రామ కృష్ణ పాడిన పాట సభికులను అలరించింది. అతిథులుగా వచ్చిన వారిని అహ్మద్ ఆలీషా సన్మానించారు. కేక్ కట్ చేసి చిన్నారుల కు పంపిణీ చేశారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ ఖండవల్లి వీరభద్రం మాట్లాడుతూ అజ్ఞానం, మూఢనమ్మకాలు, మత మౌఢ్యం, పేదరికం, బానిసత్వం, అవిద్య లాంటి సాంఘిక రుగ్మతలతో కొట్టుమిట్టాడుతున్న సమాజాన్ని సంస్కరించేందుకు అనన్య సామాన్యమైన కృషి సాగించి ధన్యులైన కవి పుంగవులు, రచయితలలో ఉమర్ అలీషాది ప్రత్యేక స్థానం. ఇంతటి ప్రతిభా మూర్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి ఉమర్ ఆలీషా వారు 1885 ఫిబ్రవరి 28వ తేదీన జన్మించారు. ఈ సందర్భంగా వీరి 140 వ జయంతి వేడుకలలో వందలాది సభ్యులు పాల్గొన్నారు. ప్రముఖ సేవలు అందించిన వారికి ధాన్యపు కుచ్చులు అందచేశారు. హారతితో సభ ముగిసింది. ఈ కార్యక్రమంలో స్థానిక కన్వీనర్ లు మండా యల్లమాంబ, కాకినాడ లక్ష్మి, రెడ్డి సూర్య ప్రభావతి, వనుము మణి, బాదం లక్ష్మి కుమారి, కె. వీరభద్రరావు, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి



# కాకినాడ పట్టణం లో పారిశుధ్య నిర్వహణ పనులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి....

## - కాకినాడ పట్టణ కమిషనర్ భావన



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య నిర్వహణ పనుల తనిఖీల్లో భాగంగా కాకినాడ నగరపాలక కమిషనర్ భావన ఐఏఎస్ శుక్రవారం ఉదయం పలు ప్రాంతాల్లో పర్యటించారు. మెయిన్ రోడ్డు పాత విజయలక్ష్మి హాస్పిటల్ రోడ్డు, రాఘవేంద్ర స్వామి గుడి వీధి తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణ తనిఖీ చేశారు. రోడ్లు, డ్రెయిన్ల పరిశుభ్రత, చెత్త సేకరణ ఎలా జరుగుతోంది? వంటి విషయాలపై ఆరా తీశారు. పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# దర్జీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

## - మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దర్జీల సంక్షేమానికి కృషి చేస్తుందని కాకినాడ రూరల్ మాజీఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణ మూర్తి అన్నారు. కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్స్ హౌ జయంతి సందర్భంగా స్థానిక అన్నదాన సమాజంలో టౌన్, రూరల్ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని రంగాలను చక్కదిద్దుతోందని త్వరలో సంక్షేమ చర్యలు చేపడుతుందన్నారు.రాష్ట్ర మాజీ కార్యదర్శి జక్కంపూడి సత్యనారాయణ మాట్లాడుతూ టైలర్స్ లో పేదవర్గాలకు చెందినవారు ఉన్నారని, రెడీమేడ్ వస్త్ర పోటీతో వారి జీవన భృతి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు.పలువురు వక్తలు ప్రసంగించారు. అనంతరం లక్కీ డిప్ నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు, నూతన వస్త్రాలు అందించారు. అనంతరం ఆత్మీయ విందు భోజనం వడ్డించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి. చిట్టిబాబు, పి.రమణ బాబు,యమ్. త్రినాథరావు, యమ్. సత్యనారాయణ, జి.సింహాచలం, జి.రాధాకృష్ణ, అధిక సంఖ్యలో టైలర్లు పాల్గొన్నారు.

# పయ్యావుల కేశవ్ బడ్జెట్ ఆర్థిక వృద్ధికి వాస్తవిక సూచిక...యనమల





ప్రజాభూమి తుని

ఆర్థిక వివేకంతో అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వ ఈ ఆర్థిక సంవత్సర అంచనాలు నామ మాత్రపు ఆర్థిక వృద్ధి వాస్తవికంగా ఉందన్నారూ మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రం ఆర్థిక సంక్షోభావాల నుంచి గట్టెక్కేగల సత్తా చాటిచెప్పిందని యనమల వ్యాఖ్యానించారు.పయ్యావుల బడ్జెట్ పద్దులు భేషుగ్గా ఉన్నాయన్న యనమల ఆర్థిక లోటు రుణతగ్గింపునకు సూచికగా ఈ బడ్జెట్ నిలుస్తుందన్నారు. పెరుగుతున్న మూలధనం, అభివృద్ధిని వేగవంతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన యనమల రామకృష్ణుడు ఆదిశగా కూటమి ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ పద్దులు ప్రశంసనీయమ న్నారు. ఎం.ఎస్. ఎం.ఈ.లకు ప్రమోషన్ పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహకాలను స్వాగతించాలి చేసిందేనన్నారు. వ్యవసాయ, ఆర్థిక వ్యవస్థకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉపాధి కల్పనకు ఊతం ఇస్తుందన్నారు.పయ్యావుల ప్రాధాన్యత రంగాలకు పెద్ద పీట వేసారు న్నారు.ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను స్వాగతించిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య హామీల అమలుకు కూటమి చేస్తున్న కృషి కి ఈబడ్జెట్ దిక్సూచి గా నిలుస్తుందన్నారు

# ఘనంగా కుక్కుటేశ్వరుడి శ్రీ పుష్ప యాగం



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన పిఠాపురం పట్టణంలో శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి, అమ్మవార్ల శ్రీ పుష్పయాగ మహోత్సవం ఘనంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ దంపతులు భక్తులకు తాంబూలాలను అందజేశారు. ఉదయం స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ పుష్కరిణిలో స్వామి, అమ్మవార్లను హంస వాహనంపై తెప్పోత్సవం జరిపించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

# మత్స్య ఆక్వా రంగాలను గ్రోత్ ఇంజిన్ గా గుర్తించిన కూటమి

## స్వాగతించిన యనమల దివ్య

ప్రజా భూమి తుని



ప్రభుత్వ విఫ్ యనమల దివ్య గత సమావేశాల్లో మత్స్య కారుల సంక్షేమం, జీవనోపాధికి ఊతమిచ్చే అంశాలను ప్రస్తావించారు.యనమల దివ్య గంగపుత్రుల ఆవేదనపై అసెంబ్లీలో గట్టిగా వాణి విపించిన దివ్య ప్రస్తావించిన అంశాలను ప్రభుత్వం పరిగణలోకి

తీసుకుని ఆదిశగా వ్యవసాయ బడ్జెట్ లో పొందిపర్చడం ద్వారా జననేత్రి విజనరీకి దర్పణం పడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.స్వర్ణాంధ్ర2047 నిర్దేశించిన లక్ష్యాలు సాధనకు మత్స్య ఆక్వా రంగాలను ఒక గ్రోత్ ఇంజన్గా ప్రభుత్వం గుర్తించడం శుభపరిణామమని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య, కింజరాపు అచ్చన్నాయుడు ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్ పై వ్యాఖ్యానించారు.చేపల ఉత్పత్తిలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని పేర్కొన్న యనమల దివ్య దేశ మత్స్య సంపద ఎగుమతుల్లో 1920కోట్లతో ఏపీ మొదటి స్థానంలో నిలిచిందన్నారు.భవిష్యత్తులో మత్స్య ఆక్వా రంగాలకు ఊతం ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు

# ఏలేశ్వరం ఆగ్జిలియం పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలోని ఆగ్జిలియం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అగ్జిలియం విద్యాసంస్థ పూర్వ విద్యార్థి స్పార్క్(సైంటిఫిక్ ప్రోగ్రాం ఫర్ అకాడమిక్ రీసెర్చ్ క్యూబ్) చైర్మన్ సాయి సందీప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సందీప్ విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఈ రోజుల్లో విజ్ఞానం,సాంకేతికత మన జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో గ్రహించడం ఎంతో అవసరమని చిన్నప్పటి నుంచి కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ తరహా సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులలో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు కొత్త ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ వేడుక




లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి తన పాఠశాల కాలాన్ని, సవాళ్లను, విజయాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ సుపీరియర్ సిస్టర్ ప్రమిలా మాట్లాడుతూ చిన్న వయసులోనే సందీప్ ఇప్పటికే ఇస్రో స్పేస్ ట్యూటర్ మరియు సైబర్ ఎక్స్పెర్ట్ గా పలు సేవలు సమాజానికి అందించారని,విద్యార్థులు సాయి సందీప్ ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఎందుకంటే."ఒక విద్యార్థి మా పాఠశాలలో చదివి, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని, మళ్లీ ఇదే పాఠశాలకు ముఖ్య అతిథిగా రావడం నిజంగా ఇది మా సంస్థకు గొప్ప గర్వకారణం" అని పేర్కొన్నారు. ముఖ్య



అతిథి సాయి సందీప్‌ను ఆక్సిలియం యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు, విజ్ఞాన ప్రదర్శనలో అనేక ప్రయోగాలను అందుబాటులో ఉంచారు. ముగింపు సందర్భంగా సాయి సందీప్, ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులు అందజేశారు.విద్యార్థులు ఆయనను చూసి ప్రేరణ పొందారని, ఈ తరహా కార్యక్రమాలు మరింత ప్రోత్సాహాన్నిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సాయి సందీప్ తో సంభాషించి,ఆయా విషయాలపై జిజ్ఞాస వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్పార్క్ సీఈఓ ప్రదీప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వివిధ ప్రదర్శలపై అవగాహన కల్పించారు,

# ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులకు సత్కారం

## సేవలను అభినందించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్,

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం ఉద్యోగ విధులు నిర్వహించి ఫిబ్రవరి 28 తేదీకి రిటైర్ అయిన 1984 సం,,కి చెందిన ఎస్.ఐ 1983, 1987 సం. కు చెందిన ఇద్దరు ఎ.ఎస్.ఐ లు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం లో ఎస్పీ వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఆత్మీయ సత్కారం చేసి అభినందించారు. ఎస్పీ ప్రభుత్వం నుండి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను అతి త్వరగా ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనా అధికారి ని ఆదేశించడం



జరిగింది.పదవీ విరమణ చేసిన అధికారుల భవిష్యత్తు జీవితం ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్య ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో చిరకాలం జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎం జె వి భాస్కరరావు, అదనపు ఎస్పి ఏ ఆర్ శ్రీనివాసరావు ఇతర అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఉద్యోగ విరమణ చేసిన వారి వివరాలుఈ విదంగా ఉన్నాయి. ఎం.రామక్రిష్ణ రాజుఎస్.ఐ, డీసీ ఆర్ బి కాకినాడ డి. వి రమణ మూర్తి ఎ.ఎస్.ఐ, ట్రాఫిక్ టూ టౌన్ కాకినాడ . ఎస్.ప్రసాద్ రావు ఎ.ఎస్.ఐ, తొండగి పి ఎస్ లోపనిచేస్తూ ఉద్యోగ విరమణ చేయడం జరిగింది.



# భాష్యం స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి జగ్గంపేట







జగ్గంపేట రావులమ్మ నగర్ లోని గల భాష్యం పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ సైన్స్ డే యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. భారత భౌతిక శాస్త్రవేత్త సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలియజేశారు. ఆయన ఆవిష్కరణకు గాను భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు విద్యార్థులకు సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు సత్య కుమార్, కొండబాబు రవికుమార్, ప్రసాద్, మనీషా, మౌనిక, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలు కోసం పూర్తిస్థాయి కేటాయింపులు చేస్తూ ప్రవేశపెట్టిన సూపర్ బడ్జెట్ ఇది

## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

ప్రజా భూమి జగ్గంపేట

అభివృద్ధి, సంక్షేమాలకు వారధిగా రాష్ట్ర బడ్జెట్ ఉందని టీటీడీ బోర్డు మెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై విజయవాడ నుండి మీడియాతో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు, అలాగే అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజల ఆమోదయోగ్యంగా ఉందని.. పెట్టుబడులు ఆకర్షించేందుకు ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని చెప్పారు. ఏపీ బడ్జెట్ 2025- 2026లో3.2 లక్షల కోట్లతో బడ్జెట్



రూపొందించారని వ్యవసాయ రంగానికి 48 వేల కోట్లు కేటాయింపులు జరిగాయని అన్నదాత సుఖీభవ కోసం 6300 కోట్లు, బీసీ సంక్షేమానికి 47,456 కోట్లు, పాఠశాల విద్యా శాఖకు 31,805 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు 18847 కోట్లు, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం 6705 కోట్లు కేటాయించడం శుభ పరిణామమని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలో భాగంగా తల్లికి వందనంకు 9,407 కోట్లు, ఆర్టిజిఎస్ కోసం 101 కోట్లు, మత్స్యకార భరోసా కోసం450 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి3,486 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకానికి27,518 కోట్లు, మహిళలకు దీపం పథకానికి2,601 కోట్లు, స్వచ్ఛ ఆంధ్ర కోసం820 కోట్లు, బీసీలను ఆదుకునేందుకు ఆదరణ పథకానికి1000 కోట్లు ఈ బడ్జెట్లో కేటాయింపులు జరిగాయని అన్నారు. సామాన్యుల సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వారి సంక్షేమం కోసమే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని నెహ్రూ అన్నారు.ఈ బడ్జెట్ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాధించే దిశగా ఉందన్నారు. వికసిత్ భారత్ 2047కు అనుసంధానంగా ఏపీని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నెహ్రూ పేర్కొన్నారు.

# పీఎంపీ లకు నరాలు,జీర్ణాశయ,గుండె వ్యాధులపై అవగాహన

ప్రజా భూమి జగ్గంపేట

పల్లెల్లో ప్రాథమికంగా వైద్య సేవలందించే పీఎంపీలు వ్యాధులను గుర్తించి ప్రాథమిక వైద్యం అందించడంలో వ్యాధుల పట్ల అవగాహన ఎంతో మేలు చేస్తుందని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బలభద్ర వెంకట రాజు అన్నారు.శుక్రవారం కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) జగ్గంపేట, గండేపల్లి మండలాల ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు మండల అధ్యక్షులు నూరుద్దీన్ బాషా అధ్యక్షతన జగ్గంపేట సాది ఖానాలో నిర్వహించారు.ఈ




సదస్సులో న్యూరాలజిస్ట్ డాక్టర్ బలభద్ర వెంకట రాజు మాట్లాడుతు మెదడు సంబం ధిత వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తించగల్గితే చికిత్స అందించడం సులభమని,బ్రెయిన్ స్ట్రోక్ లో తొలి మూడు గంటల సమయంలో ఈ గోల్డెన్‌హవర్‌లో చికిత్స అందించ గల్గితే పక్షవాతం బారిన పడకుండా కాపాడవచ్చని అన్నారు. గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ బలభద్ర రఘువీర్ మాట్లాడుతూ జీర్ణకోశ వ్యాధుల గురించి, కాలేయ వ్యాధుల గురించి వివరించారు. కార్డియోలజిస్ట్ డాక్టర్ ఎన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ నేటి కాలంలో యువత కూడా హార్ట్ ఎటాక్ లకు గుర వ్వడానికి కారణం వ్యాయామం లేకపోవడం,నేటి ఆహారపు అలవాట్లేనని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు టి ఎస్ ఎన్ మూర్తి, జిల్లా అధ్యక్షులు కేవీఎస్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎమ్డీ తానీషా,మండల కార్యదర్శి జగతా బాబ్జీ, కోశాధికారి ఎ రమణ,దొడ్డి సుబ్బారావు, కుమార్, రాఘవ, వలీషా,కె కృష్ణ, వీవీఎస్ మూర్తి, మారుతీ తదితరులు హాజర య్యారు.అనంతరం వైద్యనిపుణులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

# రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేలా బడ్జెట్ రూపకల్పన

## - జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట

ఏపీ అసెంబ్లీలో శుక్రవారం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేలా ఉందని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన జగ్గంపేటలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ లో



వ్యవసాయానికి రూ.48 వేలకోట్లు కేటాయించారన్నారు. సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా తల్లికి వందనం పథకానికి రూ.9407 కోట్లు, అన్నదాత సుఖీభవ కోసం 6300 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు, పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రూ.18847 కోట్లు, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం 6705 కోట్లు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. విద్య, మున్సిపాలిటీలు, తెలుగు భాషాభివృద్ధి వంటి అంశాలపై ఈ బడ్జెట్లో కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అలాగే మద్యం వినియోగం తగ్గేలా మద్యపాన వ్యతిరేక ప్రచారం కోసం బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ రూపకల్పన చేశారన్నారు. ఈ బడ్జెట్ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాధించే దిశగా ఉందన్నారు. వికసిత్ భారత్ 2047కు అనుసంధానంగా ఏపీని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని రమేష్ పేర్కొన్నారు.

ప్రజాభూమి



# దేశం గర్వించదగ్గ ఉద్యమకారుడు చంద్రశేఖర్...!

## ఎం.బి సి సంఘం అధ్యక్షులు యాట్ల.

ప్రజాభూమి,రామచంద్రపురం.



భారతీయ ఉద్యమకారుడు,దేశం గర్వించదగ్గ ఉద్యమకారుల్లో ఒకడు చంద్రశేఖర్ సీతారాం తివారీగా పిలవబడే చంద్రశేఖర్ అజాద్ అని నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. ఈమేరకు చంద్రశేఖర్ అజాద్ 94 వ వర్ధంతి సందర్భంగా ద్రాక్షారామ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన చంద్రశేఖర్ ఆజాద్ బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదురించి మహాత్మా గాంధీ చేస్తున్న సహాయ నిరాకరణ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన ధైర్య సాహసి,దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చంద్రశేఖర్ ఆజాద్ ని స్మరించుకోవడం నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యుడు మేడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ విద్యా సంస్థల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం...!

ప్రజాభూమి,రామచంద్రపురం.



శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని రామచంద్రపురం పట్టణం మోడరన్ జి. ఆర్. సి. జూనియర్ కాలేజీ నందు స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు, ప్రిన్సిపల్ సి.హెచ్. రాజేష్ పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం జి.వి.రావు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త సర్ సివి రామన్ అని, ఆయన రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన ఫిబ్రవరి 28న ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం హర్షణీయం అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సి.హెచ్. రాజేష్ మాట్లాడుతూ విద్యార్థుల శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని,భవిష్యత్ లో ఉన్నత స్థానం సాధించిసమాజాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. కాలేజీ సైన్స్ అధ్యాపకుల నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, ఇంటర్మీడియట్ స్టాఫ్,జెఈఈ సెక్షన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ టి సి బస్సులు పునరుద్ధరించాలి

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజోలు ఆర్టిసి బస్ డిపో నుండి వయ్యా లక్కవరం మీదుగా సఖినేటి పల్లి వెళ్లే బస్ లన్నిటిని రద్దు చేయడం వలన ప్రయాణీకులు ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాజోలు చాంబర్ ఆప్ కామర్స్ అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి రుద్ర రాజు గోపాలకృష్ణం రాజు అన్నారు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నందున విద్యా ర్థులు బస్ లు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. విశ్వేశ్వరాయపురంవద్ద ఆర్ అండ్ బి వంతాన నిర్మాణం చేపట్టడం వల్ల బస్‌లు రద్దు చేసారన్నారు. ప్రజల అవసరార్ధం ప్లీడర్ గారి మదుపు నుండి ఎంఆర్ఓ ఆఫీసు గుండా మల్కిపురం గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా బస్లను నడపవచని గతంలో ఇదే విధంగా బస్ లను నడిపారని ఆర్టిసి అధికారులకు విన్నవించడం జరిగిందని అధికారులు సర్వే చేసి బస్ లు పునరుద్దరించాలని డిమాండ్ చేసారు..

# సవరప్పాలెంలో సత్యదేవుని ఆలయంలో చోరీ

ప్రజాభూమి అమలాపురం





అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సమీపంలోని సవరప్పాలెం సత్య నారాయణ స్వామి వారి ఆలయంలో హురువసరం అర్ధ రాత్రితలుపులి పగులగొట్టి స్వామి వసరి మెడలోని రెండుకాసుల బంగారు ఆభరణాలు అమ్మ వారి మెడలో ఉన్న 20 తులాలు వెండి అభరణాలు దొంగిలించుకు పోయారు. వీటి విలువ 20లక్షల రూపాయలు వుంటుందని ఆలయ కమిటీవారు చెప్పరు. స్థానికులు శుక్రవారం సంఘటనా స్థలా న్ని పరిశీలించి పోలీసులకు ఫిర్యదు చేయగా అమలాపురం రూరల్ ఎస్ ఐ శేఖర్ బాబు క్లూస్ టీంను రప్పించి ధర్యాప్తు జరుపుతున్నారు.



# జయప్రద సోదరుడురాజబాబు మృతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రముఖ నటి – మాజీ రాజ్యసభ మరియు లోక్ సభ సభ్యురాలు జయప్రద సోదరుడు రాజబాబు (65) శుక్రవారం (ఫిబ్రవరి 28) మధ్యాహ్నం మృతి చెందారు. "రాజమండ్రి రోమియోలు, బోరింగ్ పాప" వంటి చిత్రాల్లో హీరోగా నటించి, నిర్మించిన రాజబాబు నెలరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈయనకు భార్య కుమారుడు ఉన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

గంగవరం, ప్రజా భూమి

జాతీయ సైన్స్ డే వేడుకలు మండలంలోని పలు పాఠశాలలో ఘనంగా జరిగాయి స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే కొత్తడా లోని కస్తూరిబా బాలిక విద్యాలయంలో ప్రత్యేక అధికారిని పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సైన్స్ వేడుకల లో భౌతిక శాస్త్ర వేత్త డాక్టర్ సివి రామన్ చిత్రాన్ని గీశారు. జాతీయ సైన్స్ డే వేడుకలను ఎంపీడీవో లక్ష్మణరావు సందర్శించారు .విద్యార్థులు సైన్స్ పై దృష్టి పెట్టాలని సూచించారు.

# నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి: ఎంపీడీవో లక్ష్మణరావు

గంగవరం, ప్రజాభూమి

రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీడీవో లక్ష్మణరావు సూచించారు. శుక్రవారం మండలంలోని కొత్తాడలో గల కస్తూరి బాలిక విద్యాలయం, ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాల, గంగవరంలోని ఆశ్రమ బాలికోన్నత పాఠశాల, ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఒత్తిడికి గురికాకుండా బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి ,సత్యనారాయణ, నాగేశ్వరరావు, పద్మావతి తదితరులు ఉన్నారు.

# వృద్ధుల పట్ల ప్రేమగా మెలగాలి డా. చప్పిడి

ప్రజాభూమి,రామచంద్రపురం.



వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమగా మెలగాలని అలైయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డాక్టరు చప్పుడు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం కాకినాడ జిల్లా అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మరియు ఉప గవర్నర్ అలై పెంకే గోవిందరాజు అధ్యక్షతన క్లబ్ సభ్యులు అలై నీలపాల శ్రీనివాస్ మిత్రులు యంపరాల చంద్రమోహన్ సతీమణి యంపరాల సూర్యకుమారి 3వ వర్ధంతి సందర్భంగా తూరంగి సూర్య నగర్ జనావళి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు భోజనం, పండ్లు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డా. చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రేమభావంతో మెలగాలని వయసు పైబడిన వారికి సహజంగానే మతిమరుపు, కోపం లాంటివి వస్తుంటాయని వాటిని పిల్లలు అర్థం చేసుకుని వారిని ప్రేమగా చూసుకోవాలని వారి మీద చిరాకు పడకుండా వారితో ప్రేమగా మెలగాలని అన్నారు. గవర్నర్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతి హెల్పింగ్ హేండ్స్ సేవలు అభినందనీయమని ఈరోజు మూడో వర్ధంతి సందర్భంగా ఇక్కడ వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేసిన చంద్రమోహన్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులను భారంగా భావించి వృద్ధాశ్రమాలలోనూ అనాధ శరణాలయాల్లోనూ పిల్లలు విడిచిపెట్టడం చాలా బాధాకరమైన విషయం అని ఏ రోజుకైనా మనం కూడా ఇటువంటి సమస్యలను ఎదుర్కోకుండా ఉండాలంటే మనం మన తల్లిదండ్రులను ప్రేమగా చూసుకున్నప్పుడే మన పిల్లలకు కూడా మన మీద ప్రేమ అనురాగాలు పెరిగి మనల్ని కూడా ప్రేమగా చూసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలాగే మద్దా వికాష్, క్లబ్ కోశాధికారి అలై కొత్త శ్రీరాములు, డి సి ఎస్ అలై కిరణ్ కుమార్, ఆర్ సి అలై దుర్గా సుభద్ర, డిసి అలై వనుం ఉపేంద్రనాథ్ , మేము సైతం మీకోసం అధ్యక్షులు అలై సిహెచ్ గణేష్, అలై ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రసవత్తరంగా వాలీబాల్ పోటీలు ప్రేక్షకుల కేరింతలు

ప్రజాభూమి అమలాపురం



అంబెద్కర్ కోనసీమ జిల్లాలో అరిగెల శ్రీ రంగయ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో గొల్ల విల్లి జడ్ పి హైస్కూలు ఆవరణలో జరుగుతున్న వాలీబాల్ పోటీలు మూడవ రోజు శుక్రవారం రసవత్తరంగా సాగాయి. ఇండియన్ బ్యాంకు వెర్సస్ కేరళ ఇన్ కం టాక్స్ వెర్సస్ బెంగుళూరు ఇండియన్ బ్యాంకు వెర్సస్‌హూపర్స్ జిఎస్‌టి వెర్సస్ బెంగు ళూరు ఇన్ కంటాక్స్ వెర్సస్ కేరళ జట్ల మద్య హెూరా హెూరీగా మేచ్ జరిగింది. బాల్ క్రింద పడకుండా ప్రేక్షకుల ను రంజింప చేసేవిధంగా ఆటగాళ్లు క్రీడా ప్రతిభను కనుపరిచారు. ప్రేక్షకులుగ్యాలరీ నిండిపోయి చాలామంది రోడ్లపై నే నిలబడి పోయారు. మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను తిలకిం చారు. నాయకులకు ప్రత్యేక స్టేజీ ఏర్పాటు చేసారు. అసోషి యేషన్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మి నారాయణ స్వాగత ఏర్పట్లు చేపట్టారు. పోలీసులు బారిగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా నుండే కాక ఇతర ప్రాంతాల నుండి కూడాక్రీడాభిమానులు విచ్చేసి పోటీలను తిలకించారు.

# యువత శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలి: వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ

## నన్నయలో ఘనంగా నేషనల్ సైన్స్ డే

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



సమాజ శ్రేయస్సు కోసం విజ్ఞానం వైపు అడుగులు వేసే మహనీయులను ఆదర్శంగా తీసుకొని యువత శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నేషనల్ సైన్స్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, కోస్తాంధ్రా రేంజ్ డి.ఐ.జి. ఎం.ఆర్.రవికిరణ్, సి.ఎస్.ఐ.ఆర్ – ఐ.ఐ.సి.టి. హైదరాబాద్ చీఫ్ సైంటిస్ట్ డా. చంద్రశేఖరం మలపాక, ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ ఆచార్య వై.శ్రీనివాసరావు లు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి నన్నయ విగ్రహానికి, సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నేషనల్ సైన్స్ డే ను ప్రారంభించారు.

వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ మాట్లాడుతూ విక్షిత్ భారత్ కోసం సైన్స్ అండ్ ఇన్నోవేషన్‌లో". 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా మేధోపరమైన విజన్ తో ముందుకు సాగాలన్నారు. సుస్థిర వృద్ధి, ఆర్థిక పురోగతి మరియు జాతీయ శ్రేయస్సును నడపడం సైన్స్ అండ్ టెక్నాలజీలో ఒక సవాలుగా భావించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , రోబోటిక్స్, స్పేస్ టెక్నాలజీ మరియు బయోటెక్నాలజీ, పరిశ్రమలను విప్లవాత్మకంగా మారుస్తున్నాయన్నారు. జాతీయ భద్రత మరియు అంతరిక్ష పరిశోధనలను బలోపేతం చేయడం – రక్షణలో పురోగతి సాధిస్తున్నామని చెప్పారు. నిజంగా అభివృద్ధి చెందిన భారతదేశం డిజిటల్‌గా సాధికారత సాధించాలన్నారు. 5%+% కనెక్టివిటీ, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, అల్–డ్రివెన్ గవర్నెన్స్ మరియు డిజిటల్ లిటరసీ ఇనిషియేటివ్‌లు ప్రజా సేవలను మారుస్తున్నాయన్నారు. సామర్థ్యాన్ని పెంచుతున్నాయని, పారదర్శకతను ప్రోత్సహిస్తున్నా యని తెలిపారు. డిజిటల్‌తో కూడిన సమాజం సాంకేతికత ప్రయోజనాలు ప్రతి పౌరునికి చేరేలా, సమానమైన వృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలియ జేశారు. డి.ఐ.జి. ఎం.ఆర్.రవికిరణ్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంతి పవన్ కళ్యాణ్ చెప్పినట్లు సినిమాను సినిమాలాగే చూడాలని, నిజజీవితంలో వాటిని అన్వయించు కోకూడదని అన్నారు. యువతకు ఎన్నో ఒత్తిళ్ళు ఉంటాయని, వాటిని అధిగమిస్తూ జీవితంలో ముందుకు సాగాలని చెప్పారు. నేటికాలంలో వ్యర్థమైన విషయాలకు యువత ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. ఈజీ మని కోసం ఎవరు ఆశపడకూడదని, అటువంటి వారు జైళ్ళల్లో మగ్గుతున్నారని చెప్పారు. గంజాయి కేసు నమోదు అయినవారికి బెయిల్ కూడా రాదని, గంజాయి మత్తులో తల్లిదండ్రులను చంపిన వారు జైళ్ళల్లో ఉన్నారని వాపోయారు. ప్రతీ ఏడాది సైన్టిఫిక్ ఆడిట్ నిర్వహించాలని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులపై చర్చలు జరగాలన్నారు. సైన్స్ పురోభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు. సైన్స్ లో వచ్చిన నూతన ఆవిష్కరణలపై ప్రారంభ సమావేశ అనంతరం చంద్రశేఖరం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించారు.

రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఆచార్య వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు, అధ్యాపకులకు జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నోబెల్ గ్రహీత సర్ సి.వి.రామన్ గొప్పతనాన్ని, రామన్ ఎఫెక్ట్ ను గురించి వివరించారు. నేడు సైన్స్ డే తో పాటు రేర్ డిసీజెస్ దినోత్సవంగా కూడా నిర్వహిస్తారని గుర్తుచేశారు.

తరువాత ప్రొఫెసర్ జి.మురళికృష్ణ, డా.కె.నూకరత్నం వ్రాసిన స్పాటియల్ అనాలసిస్ అండ్ జియో విజువలైజేషన్ పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు. అనంతరం నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విద్యార్థులకు విజేతలకు జ్ఞాపికలను, సర్టిఫికెట్టులను ప్రదానం చేశారు. అలాగే కెమిస్ట్రీ విద్యార్థి బద్రీ వేసిన సి.వి.రామన్, అబ్దుల్ కలామ్ చిత్రపటాలను వీసీ ఆవిష్కరించి విద్యార్థిని సన్మానించి అభినందించారు.

# మార్చి నెలాకరకు గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి.సమీక్షాసమావేశంలో జిల్లా హౌసింగ్ పీడీ సత్యన్నారాయణ

ప్రజాభూమి, కాజులూరు.





మార్చి నెలాఖరు లోపు అనుమతి పొందిన ప్రతి గృహ లబ్ధిదారుడు తమతమ గృహాలను పూర్తిచేసుకోవాలని లేనిపక్షంలో సకాలంలో బిల్లులు పొందలేదని కాకినాడ జిల్లా హౌసింగ్ పీడీ ఎన్.వి.సత్యనారాయణ పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం కాజులూరు మండల పరిషత్ కార్యాలయ భవనంలో కాజులూరు ఎంపీడీవో జే.రాంబాబు అధ్యక్షతన హౌసింగ్, ఎం .జి .ఎస్ .ఆర్. ఇ.జి .ఎస్. ప్రోగ్రెస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారిణ, డ్రామా పీడీ అడపా వెంకటలక్ష్మి , హౌసింగ్ ఉన్నతాధికారులు హాజర య్యారు. ఈసందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో హౌసింగ్ నిర్మాణానికి సంబంధించి ప్రోగ్రెస్ తక్కువగా ఉన్న నేపథ్యంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ లతో గ్రామాల వారిగా రివ్యూ చేసారు. ఈ సందర్భంగా హౌసింగ్ పిడి సత్యనారాయణ మాట్లాడుతూ గృహ నిర్మాణానికి అనుమతి పొందిన ప్రతిఇల్లు మార్చి 31 లోపు పూర్తి చేయాలనీ, ప్రతి లబ్ధిదారునికి తెలియజేయాలని సమావేశంలో ఆయన సూచించారు. 2024 –25 బడ్జెట్ ముగియనున్న నేపథ్యం లో సకాలంలో ఇల్లు పూర్తి చేసుకోకపోతే బిల్లులు మంజూరు చేయడం కష్టమవుతుందని ఆయన సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే యం.జి.యన్.ఆర్.ఇ.జి.యస్ కి సంబంధించి సి.సి. రోడ్లు , పశువుల షెడ్లులకు సంబంధించిన ప్రోగ్రెస్ పై ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు, ఇ.జి.యస్ అదికారులు లతో దోమ పిడి కడప వెంకటలక్ష్మి రివ్యూ చేసారు.ఈ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమార్చి 31 నాటికి, మొదలు పెట్టిన ప్రతి పని పూర్తి చేసి పేమెంట్ లు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇచ్చిన టార్గెట్ ల ఆధారంగా ఉపాధి హామీ వేతనదారులకు పనులు కల్పించాలని ఈసందర్భంగా పిండి వెంకటలక్ష్మి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వై. శ్రీనివాసరావు, డిఇ,కె వి వి ఎస్ ప్రసాద్, ఏఇ, పి.శ్రీనివాసరావు, ఎంపీడీవో జె .రాంబాబు, వెలుగు డిపార్టు మెంటు ఏపిఎం, ఎం.జి.ఎన్.ఆర్ జిఎస్.సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏపీవో, ఈసీ, టిఎస్ , ఎఫ్ ఏ ఎస్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# మోడరన్ ప్రైమరీలో చిట్టి బుర్రలు- సైన్స్ ఆవిష్కరణలో దిట్టా...!

## చూపరులను ఆకట్టుకున్న సైన్స్ ఆవిష్కరణలు.



ప్రజాభూమి,రామచంద్రపురం.

జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ఆవిష్కరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిట్టి బుర్రలు గట్టి ఆలోచనలతో సైన్స్ ఆవిష్కరణలు అన్న చందాన ప్రతి ప్రాజెక్టు ఆసక్తిని రేకెత్తించేలా చిన్నారులు రూపొందించడం విశేషం.దీంతో ఇక్కడ వారి ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకుంటుకున్నాయి.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ నందు చిన్నారులు తమ ప్రదర్శనలను చక్కగా వివరించారు. ఈ సందర్భంగా మోడరన్ ఏ బి సి ప్రైమరీ అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సివి రామన్ స్ఫూర్తితో చిన్నతనం నుంచి విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రతి సంవత్సరం సైన్స్ డే వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతి తక్కువ వ్యవధిలో అబ్బురపరిచేలా ప్రాజెక్టుల రూపకల్పన చేసిన విద్యార్థులను, గైడ్ టీచర్లను రమాదేవి అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడరన్ ప్రైమరీ స్కూల్ స్టాఫ్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శిల్పారామంలో పచ్చదనం, పరిశుభ్రత తప్పక పాటించాలి

ప్రజాభూమి, పులివెందుల



శిల్పారామంలో పచ్చదనం,పరిశుభ్రత తప్పక పాటించాలని ఆంధ్రప్రదేశ్ శిల్పారామం సి.ఈ.ఓ స్వామి నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన శిల్పారామం, ఉలిమెల్ల లేక్ లను సందర్శించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురించి చర్చించారు. శిల్పారామంలో పచ్చదనం, పరిశుభ్రత కచ్చితంగా పాటించాలి అని ఆదేశించా రు. వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతివారం నిర్వహించడంఅభినందనీయమన్నారు. అలాగే ఉలిమెల్ల లేక్ లో సందర్శకుల కోసం ఉచిత రక్షిత త్రాగునీరు, టికెట్ కౌంటర్ వద్ద బారికేడ్ ఏర్పాటు చేయాలన్నారు అలాగే తాత్కాలిక సిబ్బంది కి వారానికి ఒకటి సెలవు మంజూరు చేశారు. దీనితో పాటు ఉలిమెల్ల లేక్ నందు కూడా ప్రతి ఆదివారం,పండుగ రోజులలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాడానికి ఏర్పాట్లు చేస్తామ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్,ఏ.ఈ వెంకటసుబ్బ య్య, ఫీల్డ్ సూపర్వైజర్లు ఇస్మాయిల్ సాహెబ్, సుబ్బారావు, ఉలిమెల్ల లేక్ సూపర్వైజర్ వరప్రసాద్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయుక్తం కాని ఏపీ బడ్జెట్ సి.పి.సి.డి.ఏ.ఎన్.డి.విజయ జ్యోతి

ప్రజా భూమి, కడప సిటీ :



ఆంధ్రప్రదేశ్ఆర్థికమంత్రిపయ్యా వుల ఈరోజు ప్రవేశపెట్టిన రా ష్ట్ర బడ్జెట్ పేద,మధ్య తరగతి ప్రజలకు పూర్తిగా నిరాశ కలిగిం చేదిగా ఉందని జిల్లా కాంగ్రెస్ క మిటీ ఎన్.డి.విజయజ్యోతి వి మర్శించారు.ఈ బడ్జెట్లో రై తులకు, కౌలు రైతులకు సరైన ప్రోత్సాహం లభించలేదు, పెట్రో %శీ%ల్,డీజిల్ ధరలు తగ్గించే దిశ గా ఎలాంటి చర్యలు లేవు, ని త్యావసర వస్తువుల ధరల ని యంత్రణపై ప్రభుత్వం అసలు దృష్టి పెట్టలేదు,విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాల పరంగా కూడా నిరాశే మిగిలింది అన్నా రు.పేద ప్రజలకు న్యాయం చే యాల్సిన బదులు, కార్పొరేట్ సంస్థలకు,ఉన్నత వర్గాలకు ప్ర యోజనం కలిగించే విధంగా బ డ్జెట్ రూపొందించారనిఆమె ఆ రోపించారు.కడప జిల్లా అభి వృద్ధికి ఏ ముఖ్యమైన నిధుల కేటాయింపులు లేవని కూడా ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను ఖండిస్తున్నదని,పేద, మధ్యతరగతి ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుందని ఎన్.డి. విజయ జ్యోతి స్పష్టం చేశారు.

## శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఊంజల సేవా కార్యక్రమం

### ప్రగతి శ్రీనివాస్ దంపతుల ప్రత్యేక పూజలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి (శివాలయం) ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా గురువారం రాత్రి అత్యంత వైభవంగా సహస్ర దీపాలంకరణ ఊంజల సేవ కార్యక్రమాలలో ప్రగతి శ్రీనివాస్, శ్రీమతి మంజుల కుమార్తెలు అనూష, శ్రీ, వెంకట రిత్విక్ కుటుంబ సభ్యులు పాల్గొని ఆలయ ప్రధాన అర్చకులు మధు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అలంకారంతో పూజలు సేవా కార్యక్రమంతో పాటు కోలాట ప్రదర్శన తదితర కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సత్యనారాయణ రెడ్డి కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, చిలేకంపల్లి నాగేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, మురళి భక్తులు పెద్ద పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి సైంటిఫిక్ టెంపర్ ఉండాలి


ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ప్రతి విద్యార్థికి సైంటిఫిక్ టెంపర్ ఉండాలని గౌతమ్ హైస్కూల్ కరస్పాండెంట్ సుధీర్ నాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక వై.యం.ఆర్ కాలనీలోని గౌతమ్ హైస్కూల్ నందు శుక్రవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు200 సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా గౌతమ్ స్కూల్ కరెస్పాండెంట్ టి.సుధీర్ నాయుడు మరియు డైరెక్టర్ డాక్టర్ టి.సి.యం. నాయుడు విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యత తెలుపుతూ ప్రతి విద్యార్థికి సైంటిఫిక్ టెంపర్ ఉండాలని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఎగ్జిబిట్స్ను ఆసక్తిగా తిలకించారు. పై ఈ ప్రదర్శనలో సైన్స్ టీచర్స్ పాల్గొన్నారు.

## వార్షిక బడ్జెట్ నవ్యాంధ్ర ప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి నాంది

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ నవ్యాంధ్ర ప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి నాంది అని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక 2025-26 ?3.22 లక్షల కోట్ల బడ్జెట్ శాసనసభలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తూ వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, మహిళా సంక్షేమం, బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమం, హౌసింగ్ వంటి కీలక రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. తల్లికి వందనం పథకానికి నిధులు కేటాయించి పేద మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇచ్చారన్నారు. ప్రతి కుటుంబానికి 25 లక్షలు వైద్య భద్రత కల్పించడం జరిగిందన్నారు. బీసీల సంక్షేమానికి ?47,456 కోట్లు కేటాయించి బీసీలకు వెన్నుముకగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖకు ?1,228 కోట్లు కేటాయించడం నిరుద్యోగులకు ఆసరాగా ఉంటుందన్నారు. పాఠశాల విద్యాశాఖకు నిధులు కేటాయించడమే కాక ఉచిత విద్యుత్ అందించడం పేద విద్యార్థులకువిద్యను ప్రోత్సహించడమేనన్నారు.

## కాశీవరపు వెంకటసుబ్బయ్య ఎద మీటిన రాగాలుకు గౌరవ పురస్కారం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



కొనిరెడ్డి ఫౌండేషన్ మరియు చదువుల సాహిత్య కళావేదిక వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన కవితా సంపుటాల పోటీలో కాశీవరపు వెంకట సుబ్బయ్య కవితా సంపుటి "ఎద మీటిన రాగాలు" గౌరవ పురస్కారానికి ఎంపిక అయ్యిందని కొనిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి, చదువుల సాహిత్య కళావేదిక వ్యవస్థాపకులు చదువులబాబు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈనెల మార్చి 8 తేదిన ఎస్కే గ్రాండ్ పంక్షన్ హాలులో జరగబోయే అవార్డు ప్రదానోత్సవం సభలో కాశీవరపు వెంకటసుబ్బయ్యని సన్మానించి గౌరవ పురస్కారం అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## రెడ్డి కొట్టాలలో ఘనంగాజాతీయ సైన్స్ డే వేడుకలు :ఏఎంఓ వీరేంద్రరావు యాదవ్

ప్రజాభూమి పోరుమామిళ్ల:




కాశి నాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్ఎం రవీంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయని ఏ ఎం ఓ వీరేంద్ర రావు యాదవ్, ఎం ఈ ఓ నిర్మల, సహాయ ఏఎంవో విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం వారు రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న జాతీయ సైన్స్ డే వేడుకలను ఆకస్మికంగా పరిశీలించారు. గైడ్ టీచర్లు పరిమళ జ్యోతి, విజయలక్ష్మి, వాకా చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో విద్యార్థులు పలు రకాల సైన్స్ ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించారు. అధికారులు ఒక్కో విద్యార్థి దగ్గరకు వెళ్లి ఆయా ప్రాజెక్టుల వివరాలను, ప్రాధాన్యతలను అడిగి తెలుసుకున్నారు. శిరీష,వహీద, రసీద, రుక్సర్,గణేష్, పీరాంబి, హసీనా, అభినిష తదితర విద్యార్థులు తమ ప్రాజెక్టులను చక్కగా అధికారులకు వివరించారు. విద్యార్థుల ప్రతిభను అధికారులు ప్రశంసించారు. సైన్సు డే సందర్భంగా చక్కని ప్రదర్శనలు చేసి తమ ప్రతిభను చాటుకున్న పలువురు విద్యార్థులకు ఏ ఎం ఓ వీరేంద్ర రావు యాదవ్ బహుమతులు అందజేసి అభినందించారు. అలాగే రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ చేతుల మీదుగా రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలకు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా వీరేంద్ర రావు యాదవ్, ఎంఈఓ నిర్మల మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల చక్కని అవగాహన కలిగి ఉన్నారని ప్రశంసించారు. గైడ్ టీచర్లను, పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంతటి ప్రతిభనుప్రదర్శించడం గొప్పగా ఉందంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ బేగం, ఉపాధ్యాయులు రవీంద్రబాబు, దాదా పీర్,మహేష్ కుమార్, సురేష్ కుమార్, ఏ ఏ ఎం ఓ విజయభాస్కర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిందు, తుంపర్ల సేద్యానికి ప్రోత్సాహకం :ఎస్సీ , ఎస్టీ రైతులకు 100 శాతం రాయితితో పరికరాలు

**సన్న చిన్న కారు రైతులకు 90 శాతం రాయితీ**

**పోరుమామిళ్ళ ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసులరెడ్డి**

పజాభూమి పోరుమామిళ్ల:





వ్యవసాయ రంగంలో కీలకమైన సుక్ష్మ, సేద్య పరికరాలను రాయితీపై ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐదేళ్ళపాటు జగన్ నష్టాన్ని సరి చేయడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. బిందు , తుంపర్ల వ్యవసాయానికి ప్రోత్సాహించడానికి సన్నాహాలు చేపట్టింది. దీని వల్ల రైతులకు ఉపయోగం కలగనుంది. ఎస్సీ , ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీ, ఎస్సీ , ఎస్సీ రైతులకు 100 శాతం రాయితీతో ఈ పరికరాలను అందిస్తుంది. ఐదు ఎకరల లోపు భూమి ఉన్న రైతులకు రూ 2 .18 లక్షల వరకు రాయితీపై పరికరాలు అందిస్తారు. ముఖ్యంగా ఉద్యాన , వాణిజ్య , పంటలను సాగు చేసే రైతులకు ఊరట కలిగించే రీతిలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వైయస్సార్ ప్రభుత్వం గడిచిన అయిదేళ్ళలో తుంపర , బిందు సేద్యం కింద రైతులకు ఉపయోగించే పరికరాలను రాయితీ ఇవ్వలేదు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగిన రాయితీ ఊసే లేకుండా పోయింది. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం తిరిగి రాయితీలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 5,10 ఎకరాలు మధ్య ఉన్న రైతులకు కూడా మంచి అవకాశం 5, 10 ఎకరాలు మధ్య భూమి కలిగిన పెద్ద రైతులు కూడా 70 శాతం రాయితీతో గరిష్ఠంగా రూ 3. 46 లక్షల వరకు బిందు సేద్యం పరికరాలను అమర్చుకోవచ్చు తుంపర్ల సేద్య పరికరాలను 45 - 55 శాతం రాయితీ పై అందించబడును 3 ఇంచ్చి 30 పైపులు , 5 గన్ తో కలిపి రూ 17,158 / 41 పైపులు 9 గన్ తో అయితే రూ 23 ,763/ రైతు వాట చెల్లించి పొందవచ్చును. దరఖాస్తు చేసుకొనుటకు రైతులు కావలసిన పత్రాలు 1బీ , ఫీల్డ్ మ్యాప్ , ఆధార్ కార్డు , బ్యాంకు పాసు పుస్తకము , నఖలు , తీసుకొని సంబంధిత రైతు సేవ కేంద్రం నందు నమోదు చేసుకోవాలి .తరువాత కంపిని ప్రతినిధులు ప్రాథమిక సర్వే చేసి డ్రిప్ డిజైన్ చేసి మొత్తం అమౌంట్ రాయితీ వివరాలు రైతుకి వివరిస్తారు. రైతు వాట అమౌంట్ ను రైతు చెల్లించిన వెంటనే జిల్లా కలెక్టర్ వారి పరిపాలన అనుమతితో డ్రిప్ పరికరాలను అమర్చడం జరుగుతుంది.

**రైతులు స్వదినియోగం చేసుకోవాలి పోరుమామిళ్ల ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసులరెడ్డి**

పోరుమామిళ్ళ ఉద్యాన శాఖ పరిధిలో ఉన్న పోరుమామిళ్ళ , శ్రీ అవధూత కాశినాయన , కలస పాడు , బీ కోడూరు , బ్రహ్మగారి మఠము , రైతులకు బిందు , తుంపర్ల సేద్యం పరికరాలను రాయితీ పై ఇవ్వడానికి సంబంధిత మండలాల్లోని రైతు సేవ కేంద్రంలో అధికారులను సంప్రదించాలని కోరారు. ఇప్పటికే గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాం. ఎస్సీ ఎస్టీ రైతులకు 90 శాతం రాయితీ పై పరికరాలను అందిస్తున్నాము. ప్రతి సన్న చిన్న, పెద్ద రైతులు ప్రతి ఒక రైతు ఉపయోగించుకోవాలన్నారు.

## నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోస్తే వైజ్ఞానిక ప్రగతి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోస్తే వైజ్ఞానిక ప్రగతి అని కడప జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షంషోద్దీన్ తెలిపారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సివి రామన్ సైన్స్ క్లబ్ ప్రొద్దుటూరు, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి వారి ఆధ్వర్యంలో వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షంషోద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయాలని అప్పుడే వైజ్ఞానిక ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. కడప జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమకున్న సామర్థ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఓంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ సైన్స్ మానవ వికాశానికి దారి తీయాలని వినాశానికి దారి తీయకూడదని తెలియజేశారు. సైన్స్ క్లబ్ జిల్లా కన్వీనర్ విజయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు కలిగి ఉండాలని క్లబ్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని తెలియచేశారు. ఈ పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ దినేశ్వర్ రెడ్డి జడ్.పి.హెచ్.ఎస్, కల్లూరు, ద్వితీయ అషరఫ్, మున్సిపల్ ఉర్దూ హైస్కూల్ మొదంపల్లి, తృతీయ సాయి విష్ణువర్ధన్ జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ వేంపల్లి బహుమతులు గెలుపొందారు. తెలుగు మీడియం నుండి ప్రథమ ఎస్ లికిత జడ్.పి.హెచ్.ఎస్ చిన్న కొమెర్ల, ద్వితీయ రూప ఎస్ ఆర్ ఎమ్ హెచ్ ప్రొద్దుటూరు, తృతీయ హరిణ మాధురి ఎస్ఆర్ఎంహెచ్ ప్రొద్దుటూరు హుమతులు గెలుపొందారు. మేమేంటోలు కృష్ణార్జున రెడ్డి క్లాస్ 1 కాంట్రాక్టర్ అందచేశారు. విద్యార్థులకు భోజనం గడియారం శేష శర్మ, శ్రీధర్ శర్మ అందచేశారు. ఇంగ్లీష్ మీడియం నగదు బహుమతులు రిటైర్డ్ ఎంఈఓ పరమేశ్వరయ్య, జమ్మలమడుగు వారు, తెలుగు మీడియం నగదు బహుమతులు శ్రీ రమణ మహర్షి ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్(1995-96) వారు అందచేశారు. ఈ కార్యక్రమానికి ప్రొద్దటూరు మండల విద్యా శాఖాధికారి 1సావిత్రమ్మ, మండల విద్యా శాఖాది కారి 2 శోభారాణి, క్లబ్ సెక్రటరీ అల్లాభకాష్, గోపినాథ రెడ్డి, జిల్లా సైన్స్ సమన్వయకర్త సుబ్బనాయుడు, మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## వృద్ధురాలికి అంత్యక్రియలు నిర్వహించిన మే ఐహెల్ప్యు ఫౌండేషన్


ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తుతెలియని వృద్ధురాలు చికిత్స పొందుతూ మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి నాలుగు రోజులు గడిచిన బందువులు ఎవరు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశేట్టీ వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, శ్రీరామ్, రమేష్, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని నేల కొరిగిన విద్యుత్ స్తంభాలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని కడప రోడ్డు పాలకేంద్రం సమీపంలోని విద్యుత్ స్తంభాలను గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో అవి నేలకొరిగాయి. పాలకేంద్రం సమీపంలోని ప్రధాన రోడ్డులో ఉన్న విద్యుత్ స్తంభాలను శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో రెండు విద్యుత్ స్తంభాలు రోడ్డుకు అడ్డంగా నెలకొరిగాయి దీంతో కడప- పులివెందుల ప్రధాన రహదారిలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యుత్ స్తంభాలకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అలాగే విద్యుత్ స్తంభాలు రోడ్డుకు అడ్డంగా ఉన్నా, ట్రాఫిక్ అంతరాయం కలిగిన కూడా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లపై పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విజ్ఞాన వృద్ధి రంగాలలో వృద్ధి ని ఉద్ఘాటించే ఒక ప్రత్యేకమైన రోజే సైన్స్ డే

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



విజ్ఞాన వృద్ధి రంగాలలో వృద్ధి ని ఉద్ఘాటించే ఒక ప్రత్యేకమైన రోజే సైన్స్ డే అని వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి. జయరామి రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కొత్రపాడు రోడ్డు లోని కళాశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన, డీన్ ఆచార్య కే. వి. రమణయ్య, ఆచార్య జి. జయచంద్ర రెడ్డి, ఆచార్య సి. నాగరాజు మరియు డాక్టర్ ఏ. అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ డే అనేది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ఉత్పత్తి, పరిశోధన, మరియు విజ్ఞాన వృద్ధి రంగాలలో ఉద్ఘాటించే ఒక ప్రత్యేకమైన రోజని, సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు గణిత శాస్త్రాలలో విజయం సాధించిన పరిశోధకులు మరియు శాస్త్రజ్ఞులకు గుర్తింపు ఇవ్వడమే కాకుండా, ప్రతి ఒక్కరూ విజ్ఞానంపై అవగాహన పెంచుకోవడానికి ఇది ఒక్క గొప్ప అవకాశమని వివరించారు. విద్యార్థిని విద్యార్థులు వారు డిజైన్ చేసిని మోడల్స్ మరియు వారి ఇన్నోవేటివ్ ఐడియాస్ని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

## పోలీస్ శాఖ, వికసిత, సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

మార్చి 8వ తేదీన మహిళ దినోత్సవ సందర్భంగా ఈ నెల ఒకటవ తేదీ నుంచి 8వ తేదీ వరకు మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ప్రొద్దుటూరు డిఎస్పి పుతి భావన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వికసిత ఫౌండేషన్ మరియు సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త కలయికతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహిళ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఫోక్సో యాక్ట్ పై అవగాహన కార్యక్రమాలు ,హెల్త్ క్యాంప్, ఎస్సై కాంపిటీషన్, స్పోర్ట్స్ మీట్, రంగోలి కాంపిటీషన్, మహిళా అభ్యుదయం కోసం ఒక అవగాహన ర్యాలీ, చివరి రోజున వివిధ విభాగాల్లో పని చేస్తున్న మహిళలను గుర్తించి వారికి సత్కార కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమ విషయ సమాచారం కొరకు 9154195061 ను సంప్రదించాలని తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

ప్రజాభూమి మార్కాపురం



మొట్టమొదటి. భారతీయ నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి.రామన్...రామన్ ఎఫెక్ట్ కనుగొనిన దినోత్సవం సందర్భంగా జరుపుకునే జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల వేదికగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. .ఈ సందర్భంగా సైన్స్ ఆవిష్కరణలకు మూలం. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం అలవడాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్ ఫోవారిలో దాగిన అంతర్గత సృజనకుఅద్దంపట్టింది.. .విద్యార్థులు ఆసక్తికరంగా ఆయా ఎగ్జిబిట్స్ నుతిలకించారు. జడ్జీలుబహుమతులకు అర్హతగల ప్రాజెక్టులకు ఎంపిక చేసి.. ఆకర్షణీయమైన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ విభాగపు ఉపాధ్యాయులు యస్. బాస్కర్రెడ్డి. యం.మల్లికార్జున. ఎ.శివక్రృష్ణ..డి.ఎలిజబెత్రాణి.. టి.రామకృష్ణ.. పి.వెంకటేశ్వరు డి.రామారావు..పి.అల్లూరయ్య.ఎ.శ్యామ్సుభాకర్. యన్.వెంకటేశ్వర్లు.పి.ప్రభాక.ర్రెడ్డి.బి.రత్నరాజు.తదితర.ఉపాధ్యాయులు..సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవులను గోశాలకు తరలించాలని సిఐని ఎస్ఐ ని కోరిన బిజెపి నాయకులు

### పట్టణ ఎస్సైకి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం అసెంబ్లీ సీనియర్ నాయకురాలు శాసనాల సరోజినీ , మరియు మద్దెలలక్ష్మీ అధ్యక్షతన గోవుల సంరక్షణ గురించి మార్కాపురం సిఐ కి, అదేవిధంగా ,ఎస్ఐ కి ,ఒక వినతి పత్రం అందజేయడం జరిగింది. దీంట్లో భాగంగా మన మార్కాపురం పురపాలక సంఘం పరిధిలో గోవులు వాటర్ ట్యాంక్ దగ్గర స్థలంలో ఉంచటం అక్కడ పబ్లిక్ వ్యర్థాలను పారేయటం అక్కడ దుర్వాసనతో ఆవులు చనిపోవడం జరుగుతుంది. తందార ఆవులు మేత ,నీరు త్రాగించటం కూడా తక్కువే ఇప్పుడు వేసవి కాలము గోవులను సంరక్షించుకోవడం హిందూ, సాంప్రదాయ ప్రకారం మన ధర్మం ,అందుకుగాను రాయవరం గ్రామంలో మాజీ సర్పంచ్, కీర్తిశేషులు పిచ్చయ్య స్థాపించిన గోశాల ఉంది దానిలో భాగంగా గోవులను అక్కడ తీసుకోమని మా భారతీయ జనతా పార్టీ తరపులో విన్నవించుకోవడంజరిగింది,వాళ్లసానుఅనుకూలంగా గోవులను పెట్టుకుంటామని చెప్పడం జరిగింది. దీంట్లో భాగంగానే ఈరోజు సిఐ కి ఎస్ఐ కి విన్నవించుకోవడం అదేవిధంగా మార్కాపురం మున్సిపాలిటీ కమిషనర్ గారితో ఇరువురు మాట్లాడి కొని, గోవులను రాయవరం గ్రామంలో ఉన్న గోశాలకు తరలించమని ఈరోజు ,వినతి పత్రం ,ఇస్తూ వివరించి చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ గారు జిల్లా సెక్రెటరీ మొర్రిబోయిన చిన్నయ్య జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మధ్యలో లక్ష్మి సీనియర్ నాయకులు సుబ్బారావు పాల్గొనడం జరిగింది. ధన్యవాదాలు .

## టైలర్స్ డే సందర్భంగా టైలర్నునుసన్మానించిన వాసవి విజన్ క్లబ్ సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వరల్డ్ టైలర్స్ డే సందర్భముగా వాసవి విజన్ క్లబ్, మార్కాపురంవారు చేతివృత్తుల వారిని ప్రోత్సహించుటలో భాగముగా వాసవిక్లబ్స్ ఇంటర్నేషన ల్వారిఆదేశాను సారము, ప్రసాద్ టైలర్స్ అధినేత: గర్రే ప్రసాద్ ని శాలువాతో సత్కరించి, మిఠాయిలు యివ్వడం జరిగినది, కార్యక్రమ మునకు క్లబ్ ఫౌండర్: వెలుగూరి వెంకటేశ్వర్లు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి మనిషి అందంగా కనిపించడంలో టైలర్ పాత్ర ప్రముఖ మైనదని ప్రతి టైలర్ ని గౌరవించాల్సినబాధ్యతఅందరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలోమామా జీధ్యక్షులు:గుర్రం రామారావు, చినమనగొండ శివకుమార్,క్లబ్ మెంబర్:యేల్చూరి శేషగిరి రావు(శివాలయం మాజీ ధర్మకర్త) మరి కొంతమంది పుర ప్రముఖులు పాల్గొని తేనీటి విందు ఇవ్వడం జరిగింది

## అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థి తొలి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం గజ్జలకొండ కొండ సెక్టార్ రాయవరం వన్ లో స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థి మోక్షజ్ఞ తల్లి నందీశ్వరి తండ్రి సత్యనారాయణ తొలి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, , పాప తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలో పిల్లలకు వివిధ రకాల ఆటపాటలు, కథాకథనాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు పండ్లు, మిఠాయిలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ, “ఈ విధంగా ప్రతి విద్యార్థికి ప్రత్యేక అనుభూతిని కలిగించడం ద్వారా వారికి అంగన్‌వాడీ కేంద్రంపై మరింత ఆసక్తి పెరుగుతుంది” అని తెలిపారు. పిల్లవాడి తల్లిదండ్రులు అంగన్‌వాడీ టీచర్ మరియు సిబ్బందికికృతజ్ఞతలుతెలియజేశారు. చివరగా, జన్మదిన కేక్ కట్ చేసి అందరూ ఆనందంగా వేడుకను ముగించారు

## మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన ర్యాలీ

### ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డ్రగ్స్ రహిత రాష్ట్రం పోగ్రాం లో భాగంగా మార్కాపురం మం డలం రాయవరం గ్రామంలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడడం వల్ల అనారోగ్యం క్షీణించిమత్తు పదార్థాలకు బానిసలు అవుతారని నిన్నే నమ్ముకున్న నీ కుటుంబ సభ్యులు. వేదనకు గురి అవుతారని ఆయన అన్నారుఅలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారుఅలాగే ఎవరైనా గంజాయి, డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే మాకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేరును గోపెంగ ఉంచుతామని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో సీఐతో పాటు ప్రోహిబిషన్జిఅండ్.ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన రోజువారి జీవితంలో సైన్స్ కి ఉన్న ప్రాధాన్యత చాలా ఎక్కువ - డీఎస్పీలు భావన భవానీ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



మన రోజువారి జీవితంలో సైన్స్ కి ఉన్న ప్రాధాన్యత చాలా ఎక్కువని ప్రొద్దుటూరు డిఎస్పి భావన, కడప ట్రైనీ డీఎస్పీ భవానీ అన్నారు. స్థానిక ఇంటర్నేష ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత సర్ సివి రామన్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి బయటకు రావాలంటే వారిలో సైన్స్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా సివి రామన్ గొప్పతనాన్ని అయన ఆవిష్కరణలు చాలా గొప్పవని, నేటి తరం సైన్స్ కి అవి మూలం అన్నారు. మన రోజువారి జీవితంలో సైన్స్ కి ఉన్న ప్రాధాన్యత చాలా ఎక్కువ అన్నారు. భారతీయులకి సైన్స్ మీద ఉన్న ఇంటరెస్ట్ అండ్ ఎఫర్ట్స్ ప్రస్తుతం ఇండియా ని గొప్ప సాఫ్ట్ పవర్ గా నిలబెట్టేలా చేసింది అన్నారు. సివి రామన్ స్ఫూర్తితో అందరు అయన అంత స్థాయికి ఎదగాలని సైన్స్ లో ఉన్నత శిఖరాలను చేరాలని ఆశించారు. అనంతరం వారు విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన పలు సైన్స్ పరికరాలను పరిశీలించారు వారిని అభినందించారు ప్రతి ఒక్కరూ సర్ సివి రామన్ల ఒక సైంటిస్టుల కావాలని వారు ఆకాంక్షించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర వైస్ ప్రిన్సిపాల్ మీనా ప్రశాంత్ లో మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు ఐడిపి ఎస్ అధినేత జయచంద్రారెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు గత మూడు సంవత్సరాలుగా తమ కళాశాల విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు జాతీయ స్థాయిలో ఎంపికై విద్యార్థిని విద్యార్థుల్లో అవగాహన శక్తి పెంచాయన్నారు ఈ సైన్స్ ఫెయిర్ లో 290 ప్రాజెక్టులు విద్యార్థి విద్యార్థులు తయారు చేశారన్నారు గత ఏడాది సైన్స్ వేర్ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో కళాశాల మొదటి స్థానంలో వచ్చిందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న శక్తిని బయటికి తీసేందుకు ఇలాంటి సైన్స్ ఫెయిర్ లు ఉపయోగపడతాయన్నారు.

## ఈ బడ్జెట్ జనరంజకమైన బడ్జెట్ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్రరాష్ట్ర చరిత్రలో బడ్జెట్ 2025 నందు అల్పసంఖ్యాక వర్గాల (మైనారిటీల) బడ్జెట్ కొరకు 5434 కోట్లు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కి మైనారిటీ %డ% న్యాయ శాఖ మంత్రి శ్రీ ఎన్ఎండి ఫారుక్ కి ధన్యవాదాలు తెలియజేసిన జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్. ఈ సందర్భంగా సాధిక్ మాట్లాడుతూ ఇది జనారంజకమైన బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది. మైనార్టీల అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర చరిత్రలో 5434 వేల కోట్ల బడ్జెట్ కేటాయించడమే దానికి నిదర్శనమని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ముస్లింలకు అండ తెలుగుదేశం జండా అని నిరూపించిన చంద్రబాబు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జనరంజకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ చరిత్ర బడ్జెట్లో 2025 నందు అల్పసంఖ్యాక వర్గాల (మైనారిటీల) బడ్జెట్ కొరకు 5434 కోట్లు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి మైనారిటీ, న్యాయ శాఖ మంత్రి శ్రీఎన్ ఎండి ఫారుక్ కి రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎంఏ. షరీఫ్ కి మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కి మార్కాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి.ధన్యవాదాలు తెలియజేసిన, తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి పటాన్ఇబ్రహీంఖాన్ ఈసందర్భంగా మాట్లాడుతూ ఇది జనారంజకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది అన్నారు. మైనార్టీల అభివృద్ధికి ఎన్నడూ తెలుగుదేశం పార్టీనే ఆదుకుంటుంది అని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉర్దూ యూనివర్సిటీ కి 2000 ఎకరాలలో ఏర్పాటు,నాంపల్లిలో హాజ్ హౌస్ నిర్మాణం, పాతబస్తీ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం, రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులు 1గంట ముందే ఆఫీస్ల నుండి పోవుటకుఅనుమతించబడింది. నమాజ్ కొరకు మసీద్ లలో అవసరమైనా ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశాలు జారిచేయటం ఎంతో సంతోషదాయకంమని ఎన్డీఏ ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీ ఈవో..!

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరి పంచాయతీ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఎం.బుక్ లో వర్క్ నమోదు కోసం చిన్నగొట్టిగల్లుకు చెందిన కాంట్రాక్టర్ గిరీష్ నుంచి ఈవో మహేశ్వరయ్య రూ.50 వేలు లంచం డిమాండ్ చేశాడు. ఈ మేరకు బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా ఈవో లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ దాడుల్లో అడిషనల్ ఎస్పీ విమల కుమారి,డీఎస్పీ ప్రశాంతి, సీఐ మల్లిఖార్జున పాల్గొన్నారు.

## సంక్షేమానికి పెద్దపీట రాష్ట్ర బడ్జెట్

### - అభివృద్ధే లక్ష్యంగా కేటాయింపులు- జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



సంక్షేమానికి పెద్దపీట వేసే విధంగా, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు జరిగాయని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ అన్నారు. శుక్రవారం వేంపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ స్వర్ణాంధ్ర దిశగా బలంగా పడుతున్న అడుగుల సవ్వడిలా వుందన్నారు. అభివృద్ధి బాటలో ప్రారంభించిన పునః ప్రారంభ సన్నాహాల సంబరాన్ని కళ్ళకు కట్టినట్లు ఆశలు రేకెత్తించిందని చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ప్రవేశ పెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్ భవిష్యత్తును భేషుగ్గా తీర్చుకునే అవకాశం ఉందని చెప్పారు. దేశానికే అన్నపూర్ణంగా పేరు తెచ్చిపెట్టిన రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి రూ.48 వేల కోట్లు కేటాయించడం ద్వారా కూటమి ప్రభుత్వ ప్రాథమ్యాలలో రైతన్నల సంక్షేమం మొదటనే సంకేతాన్ని ఆర్థిక మంత్రి అందజేశారని చెప్పారు. ఇదే కాకుండా అన్న దాత సుఖీభవ పథకం కోసం ప్రత్యేకంగా రూ. 6300 కోట్లు కేటాయించి కర్షకుల కళ్ళల్లో ఆశల వెలుగులు నింపారని చెప్పారు.

## బియ్యం గోదాం తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

- ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించాలి
- ఇంటి వద్దకు రేషన్ బండ్లు ఎందుకు పంపించడం లేదు ఎంఫోర్స్మెంట్, తహాశీసిల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన జాయింట్ కలెక్టర్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని బియ్యం గోదామును జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గోదాంలోని బియ్యాన్ని పరిశీలించారు. స్టేజి వన్ నుండి కొన్ని మూటలు సక్రమంగా రావడం లేదని గోదాం డిటి దృష్టికి తీసుకువెళ్లగా బియ్యం సక్రమంగా లేకపోతే వాటిని పరిశీలించి వెంటనే వెనక్కి పంపించాలన్నా రు. నాణ్యతలేని బియ్యాన్ని ప్రజలకు ఎందుకు ఇస్తున్నారని, ఇలాంటి బియ్యం వచ్చినప్పుడు మా దృష్టికి తీసుకురావాలని, ఇప్పుడు గోదాంలో ఉన్న బియ్యాన్ని వెనక్కి పంపించాలని గోదాం డిటి నాగరాజుకు తెలిపారు. అనంతరం తహశీల్దార్ నజీర్ అహ్మద్, ఎన్ఫోర్స్మెంట్ డ్యూటీ, సుధీర్, ఆర్ ఐ లను పిలిచి ప్రజలకు రేషన్ బియ్యాన్ని డోర్ డెలివరీ ఆటోల ద్వారా ఎందుకు చేయించలేదని ఆమె అన్నారు. ప్రతినెల ఎండియూ ఆపరేటర్లకు అకౌంట్లో డబ్బులు పడుతున్నాయి కదా వారు చేయాల్సిన పని వారితో ఎందుకు చేయించలేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి కార్డుదారునికి రేషన్ బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ బియ్యం పక్క దావపడితే ఉపేక్షించేది లేదన్నారు.

## నూతన భవన నిర్మాణం కొరకు 10,000 రూపాయల విరాళం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల దారిలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం కొరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంచర్ల సర్వోత్తం రెడ్డి 10 వేలరూపాయలు స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు కు శుక్రవారం అందజే శారు. అలాగే రవణప్ప సత్రం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం 5 వేల రూపాయలు విరాళం గా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రావు చేతులమీదుగా రాజు కి అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవలను విస్తృతం చేసేందుకు ప్రతిఒక్కరు సహాయ సహకారాలు అందించవల సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భం గా దాతలకు రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నూర్ భాషా సంఘ అధ్యక్షులు ఓతూరు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ పై దాడి చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మండల కేంద్రంలోని ఆంధ్ర అయోధ్యగా పేరుగాంచిన కోదండ రామాలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంలో ప్రముఖ దినపత్రిక చెందిన రిపోర్టర్ వెంకటకృష్ణ శుక్రవారం ఉదయం ఫోటోలు తీస్తూ ఉండగా అతనిపై కాంట్రాక్టర్ కృష్ణమూర్తి దుర్భాషలాడి దాడి చేయడం హేమమైన చర్య అని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ శివప్రసాద్ కు మండలంలోని జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. టీటీడీ అనుబంధ ఆలయంగా గుర్తింపు పొంది ఉండడం స్థానికంగా ఉన్న అధికారుల అనుమతితో ప్రతినిత్యం ఫోటోలు తీసి వార్తలు రాయటం విలేఖరి పని గత కొన్ని సంవత్సరాలుగా చేపడుతున్నారు .కానీ కాంట్రాక్టర్ తన అనుమతి లేనిదే ఫోటోలు తీకూడదని ఆదేశిస్తూ దుర్భాషణ ఆడుతూ దాడి చేయటం జరిగిందన్నారు. కాంట్రాక్టర్ కృష్ణమూర్తి పై గతంలో కూడా కొన్ని ఫిర్యాదులు ఉన్నాయని విలేఖరి పట్ల దాడి చేయటం మండలంలోని జర్నలిస్టులు అందరూ ఖండించడం జరుగుతుందని, ఇతను పై కట్టినచర్యలు తీసుకొని కోరారు జర్నలిస్టులకు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని మండలంలోని జర్నలిస్టులు స్థానిక ఎస్ఐ శివప్రసాద్ కు వినతి పత్రం అందజేస్తూ ఫిర్యాదు చేశారు. పత్రికా స్వేచ్ఛను హరించేలా ప్రవర్తించిన కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టకపోతే ఆందోళన చేపడతామని జర్నలిస్టులు హెచ్చరించారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రినిఅందజేసిన చెవిరెడ్డి హర్షిత రెడ్డి..!

ప్రజాభూమి, చంద్రగిరి:

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదన్నారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లు, భాకరాపేట ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులుపబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతుండటంతో చిన్నగొట్టిగల్లు మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు హరినాథ్ ఆధ్వర్యంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిపరీక్షా సామాగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయొద్దని, పరీక్షలంటే భయపడాల్సిన పని లేదని, ఒక ప్రణాళికతో చదవితే మంచి మార్కులు సాధించవచ్చన్నారు. 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు బాగా రాసి



మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకు రావాలన్నారు. పట్టుదలతో చదివి అనుకున్నదిసాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నేతలు ఓబుల్ రెడ్డి, చెంగల్ రెడ్డి ,మోహన్, భూపాల్, రవికుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, షాభాద్ లు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677